1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

డ్రయినేజీల సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ మంచినీటి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని అశోక్ నగర్‌లో నూతనంగా సివరాజ్ పనులను గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించి దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని పారిశుద్ధ్యపై అధికారులు దృష్టి సారించాలని చెత్తకుప్పలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆర్కే బాబు, నర్సింగ్ యాదవ్, సురేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్, నర్సింగ్ ముదిరాజ్, లక్ష్మణ్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

ఇండియాస్ టాలెంట్ జీకే కాంపిటీషన్‌లో సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్‌కు అవార్డు



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ జాహనుమాలోని సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ ఉత్తమ అవార్డును పొందింది. నేషనల్ నాలెడ్జ్ ఒలంపైడ్ సొసైటీ నిర్వహించిన ఇండియాస్ టాలెంట్ జీకే కాంపిటీషన్‌లో 25 మంది విద్యార్థులు పాలుపొందరు. స్కూల్ జీకే కాంపిటీషన్ ఇన్‌చార్జ్ ఓం ప్రకాష్ దిల్లికర్ మార్గదర్శకాలతో 340 మంది పాల్గొన్న ఈ పోటీల్లో 25 మంది బాయ్స్ టౌన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభని చాటారు. విద్యార్థులతో ప్రతిభ, ఉత్తమ పనితీరుతో స్కూల్ అవార్డును కైవసం చేసుకుంది. దీంతో స్కూలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్కూల్ ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ షోరెడ్డి టాపర్‌లను మెడల్స్‌తో సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు.



మెరుగైన వసతులు కల్పిస్తూ పార్కులను అభివృద్ధి చేస్తాం



● ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీలో టేబుల్ ట్రెన్ తొమ్మిది లక్షల వ్యయంతో ఫుట్‌పాత్ పనులను కళాధార్ నగర్ పార్క్‌లో రూ.14 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని పార్కులను పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సందర్శకులకు మెరుగైన వసతులు కల్పిస్తూ పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ , స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, దీన్ దయాల్ రెడ్డి, శివ ముదిరాజ్, భాస్కర్ నేత, సదా ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, టెంట్ హౌస్ శ్రీను, ఎయిర్టెల్ రాజు, గోరఖ్నాథ్, నర్సింగ్ రావు, మచ్చేందర్, శ్రీధర్, బల్వంత్, శోభ, ఉమారాణి, స్రవంతి, గంగారాం, సాయి చాణిక్య రెడ్డి, జీహెచ్ఎంసీ డి.గీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ ఉన్నతమైన విద్య అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-ముషీరాబాద్



ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య అందించడమే లక్ష్యంగా మేము పనిచేస్తామని శ్రీసాయి రాం హై స్కూల్ చైర్మెన్ నర్సింహ గౌడ్ అన్నారు. ఇందిరాపార్క్ వద్ద శ్రీసాయి రాం హై స్కూల్ లో 43 ఏండ్ల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కవాడిగుడ డివిజన్ కార్పొరేటర్ రచన శ్రీ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్నారుల ఆట, పాటల నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ నర్సింహ గౌడ్ మాట్లాడుతూ కార్పొరేటర్ స్కూల్స్‌కి ధీటుగా తమ పాఠశాలలో పేదలకు ఉన్నత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ చదివిన ప్రతి ఒక్క విద్యార్థి డాక్టర్లు, లాయర్లు, ప్రభుత్వ ఉద్యోగాలను కూడా స్థిరపడ్డారని కొనియాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు ఇక్కడ ఎంతో మొగ్గు చూపడంతో వారి భవిష్యత్తుకు మంచి మార్గం దొరుకుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కే.సిద్దార్థ, కరస్పాండెంట్ ప్రమీల ,ప్రిన్సిపల్ రాజశేఖర్, బి.యాదగిరి గౌడ్, టీచర్స్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్ ప్రారంభం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లిలోని రైల్వే స్టేషన్‌లో మంగళవారం 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాంపల్లి రైల్వే స్టేషన్ మేనేజర్ సహజ్ ప్రకాష్, స్టేషన్ డైరెక్టర్ అనిరుత్ పవర్, కమర్షియల్ ఇన్ స్పెక్టర్, నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ ఇన్ స్పెక్టర్ బి ప్రవీణ్ కుమార్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ కల్పన, రైల్వే కానిస్టేబుల్ శ్రీనివాసులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కే సంపూర్ణ మద్దతు

తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ట్రెజరర్ సోషల్ మీడియా కమిటీ చైర్మెన్ సనత్ నగర్ దుర్గాప్రసాద్ నాయి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు ఒక ప్రకటనలో తెలిపారని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ట్రెజరర్ సోషల్ మీడియా కమిటీ చైర్మెన్ సనత్ నగర్ దుర్గాప్రసాద్ నాయి తెలిపారు. మంగళవారం కోఠిలో ఆయన మాట్లాడు తూ.. రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్‌లు తనను సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఫెడరేషన్లకు పాలకమండలి ఏర్పాటు చేసి బడ్జెట్ కేటా యించాలన్నారు. ఫెడరేషన్ ఉన్న కులాలు, మేర, గంగపుత్ర, బొందిలి, దూదే కుల, ఆరెకటిక తదితర డిమాండ్ ఉన్న కులాలకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఫెడరేషన్ కులాల డిమాండ్లకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్‌కే మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.



అభివృద్ధి పనులు పరిశీలించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు ఆ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు కాంట్రాక్టర్ దృష్టి సారించాలని కోరారు. **నవతెలంగాణ-అంబర్‌పేట**

కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

● తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మానాయక్
● రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మానాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫలుక్ నామ, రవీందర్ నాయక్ నగర్‌లో ఈనెల20న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఠాను నాయక్ ఫోటోతో కూడిన గోడ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక విధాలను అవలంభిస్తు గిరిజనులపై వివక్ష చూపుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా కామ్రేడ్ ఠాను నాయక్ స్ఫూర్తితో పోరాటానికి రావాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. "మార్చి 20న" ఠాను నాయక్ వర్ధంతి సభ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. వారు చేసిన పోరాట స్ఫూర్తితో తమ హక్కుల సాధన కోసం మరో పోరాటం చేయాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తు, కారు చౌకగా అమ్మేస్తున్నదని మండిపడ్డారు. మరోసారి బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో వస్తే గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. దేశంలో గిరిజనుల నిష్పత్తి ప్రకారం 10 శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. అనేక గిరిజన తెగలు ఇప్పటికీ షెడ్యూల్ ట్రై తెగలుగా గుర్తించబడలేదని వాటికోసం గిరిజనులు అనేక ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన భాష అనేక తెగల్లో తమ భాషను మాట్లాడుకుంటున్నారన్నారు. భాష కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నదని అందుకోసం గిరిజనులు మాట్లాడే భాషకు లిపి కనుగొని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చి విద్యా బోధించి భాషను రక్షించాలని వారు కోరారు. గిరిజనుల జనాభా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో గిరిజనులు మరింత దారిద్ర రేఖకు దిగువన జీవిస్తున్నారన్నారు. కేటాయించినటువంటి బడ్జెట్‌లో 50శాతం కూడా ఖర్చు చేయకుండా దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. గిరిజనులు ఇతర తరగతులతో పాటు బ్రతకాలంటే వారికి రావాల్సిన వాటా అందించి అభివృద్ధి వైపు పయనించే విధంగా చూడాలని కోరారు. ఈ నెల 20వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరి జన సంఘం జిల్లా అధ్యక్షులు వి రామ్ కుమార్ నాయక్, సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎస్ కిషన్ నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏ కృష్ణా నాయక్, శీను నాయక్, రమేష్, శంకర్, చంద్రు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఏనుగు దత్తత



నవతెలంగాణ-ధూల్‌పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఆసియా ఏనుగును రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ ఎ. కృష్ణ మూర్తి ఒక నెల కాలానికి ఆసియా ఏనుగును దత్తత తీసుకున్నారు. మంగళవారం జూను సందర్శించిన ఆయన వన్యప్రాణుల దత్తత తీసుకునేందుకు ముందుకువచ్చారు. ఒక నెల దత్తత రూ.లక్ష చెక్కును జూ క్యూరేటర్ డాక్టర్.సునీల్ ఎస్. హిరేమత్ కు అందజేశారు. ఈ సందర్భంగా క్యూరేటర్ డాక్టర్.సునీల్ ఎస్. హిరేమత్ మాట్లాడుతూ.. ఏనుగు దత్తత తీసుకుని కృష్ణ మూర్తి వన్యప్రాణుల పట్ల గొప్ప సంజ్ఞను ప్రదర్శించారన్నారు. ఆయనను అభినందించారు. అనంతరం ఆయనను జూ అధికారులు చుట్టేపించారు. జూ జంతుప్రదర్శనశాల లోపలికి వెళ్లి, జూ యాజమాన్యం చేపట్టిన రోగనిరోధక సంరక్షణ చర్యలను ఎ. కృష్ణ మూర్తి చూసి ప్రశంసించారు. ఆయన ఏనుగుల ఎన్‌క్లోజర్‌ను సందర్శించి ఏనుగుల ఆహారం, వాటి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. జూలోని వన్యప్రాణులను దత్తత తీసుకునే అవకాశం కల్పించినందుకు జూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. జూలోని వన్యప్రాణుల పట్ల చూపిన ప్రేమ, ఆప్యాయతను చూసి ఆయన జులోని మరిన్ని జంతువులను హిప్పోపొటామస్, గ్రేట్ ఇండియన్ ఖడ్గమృగం, లంగూర్, మలయన్ సన్ ఎలుగుబంటిని కూడా దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూ క్యూరేటర్ ఎ. నాగమణి, శ్రీను, జూ సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు అడుగులు వేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

● మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కేబినెట్ సమావేశంలో ముదిరాజ్‌ల చిరకాలవాంఛ అయిన కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు మెపా-ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ,ప్రధాన కార్యదర్శి బి. సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు బి. డా.జగన్ మోహన్‌లు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గతంలో మెపా ప్రాతినిధ్యం మేరకు వివిధ ముదిరాజ్ సంఘాల ప్రాతినిధ్యం మేరకు ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో ఇంతటి తో ఆగకుండా ఎన్నికల మేనిఫెస్టో లో రిజర్వేషన్ అంశం ముదిరాజ్ లని బీసీ డి నుండి బీసీ ఏ లోకి మారుసామన్నారు. ఆ దిశగా కూడా ఆలోచన చేయాలని కోరారు.



ఎంఎన్‌ఓలకు అడిషనల్ హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలి



● బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉస్మానియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎంఎన్‌ఓలకు అడిషనల్ హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అనిల్ కుమార్ అన్నారు. బీఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ అండ్ హెల్త్ జీఓ ఎంఎస్ నంబర్ 386 ప్రకారం ఎంఎన్‌ఓలకు అడిషనల్ హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని ఉందన్నారు. ప్రత్యేకంగా ఈ జీఓ ప్రకారం చెల్లించాలని ఉన్నప్పటికీ, పే స్కేల్ జీఓ నందు ఎఫ్ఎన్‌ఓల పేరు మాత్రమే ఉందని, మీ పేర్లు లేవని ఇవ్వడం లేదన్నారు. అడ, మగ తేడా లేకుండా వార్డులలో ఇద్దరు చేసే పని ఒక్కటేనని అన్నారు. నిలిపి వేసిన అడిషనల్ హెచ్‌ఆర్‌ఏను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ యూనియన్ నాయకులు ఎం నరేందర్, జీపి కృష్ణ, జంగేశ్వర్, రాజు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

'వినియోగదారుల కమిషన్‌లో ఇన్‌చార్జిల రిజిస్టర్ పాలన రద్దు చేయాలి'

● కన్జ్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మల్లు శివరాం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

జిల్లాల వినియోగదారుల కమిషన్ సభ్యుల రిక్రూట్మెంట్ అనిశ్చిత పరిస్థితిని తొలగించి, కమిషన్ లో ఇన్‌చార్జిల రిజిస్టర్ పాలనను వెంటనే రద్దు చేయాలని కన్జ్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లు శివరాం డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లు శివరాం మాట్లాడుతూ వినియోగదారుల సేవలో లోపాలు ఎక్కడ ఉన్న వాటిపై కొరడా దింపించే వినియోగదారుల కమిషన్‌లో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జిల్లాల కమిషన్ సభ్యుల నియామకంలో అనిశ్చిత పరిస్థితి నెలకొందని, తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ లో గత కొంత కాలంగా ఇన్‌చార్జిల పాలన కొనసాగుతుందన్నారు.కమిషన్ లో జారీ చేసే నోటిఫికేషన్‌లో అన్ని రిజిస్టర్ పేరుతో వెలువడతాయని, అందులో భాగంగా 2022 ఆగస్టులో ఇద్దరు సభ్యుల నియమాకం కోసం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, అందుకు దరఖాస్తు చేసుకోవడం కోసం వివిధ రంగాల్లో అనుభవం కలిగిన వారితో పాటు న్యాయవాద వృత్తిలో 15 ఏళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్ లో తెలిపారని, అందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి చాలా మంది దరఖాస్తు చేసుకొని, వ్రాత పరీక్షలకు హాజరైనారని, 2022 డిసెంబర్ మాసంలో లిఖితపూర్వక పరీక్ష తర్వాత ఇద్దరు సభ్యుల నియామకానికి గాను, ఆరుగురుని ఇంటర్వ్యూకి పిలవడం జరిగిందని, అట్టి ఇంటర్వ్యూలు తెలంగాణ హైకోర్టు ఒక సీనియర్ జడ్జి అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో మౌఖిక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేసిన వారి జాబితాను జీవో జారీ చేయుటకు ప్రభుత్వానికి సెలక్షన్ కమిటీ 2023 జనవరి మాసంలో పంపడం జరిగిందని, అట్టి నియమాక ప్రక్రియకు సంబంధించి సివిల్ సప్లై శాఖ జీవో జారీ చేయవలసి ఉండగా 2023 ఆగస్టు మాసంలో పరీక్షల యందు అత్యధిక మార్కులు వచ్చిన కె.కాత్యాయనికి రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలుగా, బి.రాజిరెడ్డిని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులుగా నియమస్తూ జీవో జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇన్‌చార్జీ రిజిస్టర్ మార్చిలో పూర్తి స్థాయి రిజిస్టర్‌ను నియమించాలని కోరారు. గత కొంత కాలంగా వినియోగదారుల రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేసిన డబ్బుల విషయంలో అవకతవకలు జరిగాయని, ఈ విషయంలో సివిల్ సప్లై కమీషనర్ ఎస్.బి.చౌహన్ సమగ్ర విచారణ జరిపి డిపాజిట్ డబ్బులు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ పక్క భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన ప్పటికీ అధికారుల అలసత్వం వల్ల భవన నిర్మాణంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని మల్లు శివరాం తెలిపారు. ఈ సమావేశంలో కన్జ్యూమర్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శారద, ఉపాధ్యక్షులు కూరపాటి మధు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కె.జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

● బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బ్లూ ఇండియా పార్టీ నాయకుల రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్, జనరల్ సెక్రెటరీ భూపాల్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఈ దేశాన్ని పాలిస్తూ వస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల అభివృద్ధి సంక్షేమం స్థితిగతుల విషయములలో కాలానుగుణంగా మార్పులు తీసుకొచ్చేటటువంటి ప్రణాళికలు రచించి అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. దీనికి సంబంధించి బిపి మండల్ కమిషన్ రిపోర్ట్ గాని ఇతర బీసీ కమిషన్ రిపోర్ట్‌లను గాని కేంద్రంలో అధికారం చలాయించిన ఈ పార్టీ లు ఏవి కూడా అమలు చేయలేకపోయన్నారు. ఆత్మగౌరవం స్వయం పాలన స్వేచ్ఛ సమానత్వం మన బ్లూ ఇండియా పార్టీ ద్వారానే సాధ్యమైతదని మన పార్టీ మన సభ్యత్వాలు మన ఓట్లు మన పాలన నినాదంతో ముందుకు వెళ్తామని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బొంపల్లి మధు, ఉపాధ్యక్షులు షేక్ అమీనుద్దీన్, సుంకరి లింగారెడ్డి, కార్యదర్శులు రాకేష్ నాయక్, శ్రీలత, విట్టల్, గత ఎన్నికల్లో వివిధ అసెంబ్లీ స్థానాలు నుంచి పోటీ చేసిన నేరుడి ప్రసాద్ కోడూరి రవి, ఇస్లావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

● రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి నాణ్యమైన విద్యను పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించాలని రాజ్యసభ సభ్యుడు, డాక్టర్ కే.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సిఎస్సార్ నిధులతో గాంధీనగర్ అశోక్‌నగర్ కాలనీ వాసుల సౌకర్యార్థం రూ.10 లక్షల 54 వేల వ్యయంతో ఓపెన్ జిమ్, అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో అవసరమైన ఫర్నిచర్ ముషీరాబాద్ గంగపుత్ర కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కార్యాలయానికి ఫర్నిచర్, మొరంబొంద ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలకు ఆర్వోప్లాంట్ తదితర మౌలిక సదుపాయాలను కార్పొరేటర్లు, పావని వినయ్‌కుమార్, సుప్రియ నవీన్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన జన్మభూమిని విస్మరించకుండా ఘట్కేసర్‌లో తనకు రాజకీయ ఎదుగుదలకు సహకరించిన ముషీరాబాద్ నియోజకవర్గం తన వంతు బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలను అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. దేశ ప్రధాని మోదీ అసాధ్యం అనుకున్న వాటిని కూడా సాధ్యం చేసి చూపించారని ఆయన పేర్కొన్నారు. ప్రజా జీవితంలో తాను ఈ సేవ చేయడానికి పార్టీ ఇచ్చిన అవకాశాన్ని శుభ పరిణామంగా భావిస్తున్నట్లు ఆయన తెలి పారు. ప్రధానంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఆయా పాఠశాలలకు వాచ్మెన్, స్లీపర్ తదితర ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. ప్రభుత్వం గొప్పలు చెప్పకుండా పేదవాళ్లకు ఎంతో దోహదపడుతున్న ప్రభుత్వ విద్యా సంస్థలను సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతో నాణ్యమైన విద్య ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పూసరాజు, వినయ్ కుమార్, నవీన్ గౌడ్, కిషోర్, తదితర నాయకులు పాల్గొన్నారు

జోనల్ కమిషనర్ ఆదేశాలతో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పరిశీలన..

● పర్యవేక్షించిన ఇంజినీరింగ్ అధికారులు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ జంగంమెట్ నాగుల బండ, అంబేద్కర్ బస్తీలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న ఆదేశాలతో ఇంజనీరింగ్ విభాగం అధికారులు నగర్ బీజేపీ ప్రధాన కార్యదర్శి బొయిని విజయ కుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. గత 40ఏళ్ల కమ్యూనిటీ శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారిందని ప్రజావాణి కార్యక్రమంలో బొయిని విజయకుమార్ చార్మి నార్ జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. నవతెలంగాణ పత్రిక లో ప్రచురితంతో స్పందించిన ఆయన ఆదేశాల మేరకు ఫలక్ నుమా సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈలు కుమార్, మహేష్‌లు ఆ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రణాళికలను అధికారులకు అందిస్తామని అధికారులు పేర్కొన్నారని విజయ్‌కుమార్ తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిరుపయోగంగా శిథిలా వస్థలో ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బం దులకు గురవుతున్నారన్నారు. అధికారులు త్వరిత గతిన పనులు చేపట్టాలని కోరారు.

నేడు కింగ్ కోఠి ఆస్పత్రిలో జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జాతీయ లాబ్ టెక్నీషియన్‌ల దినోత్సవాన్ని బుధవారం కింగ్ కోఠి ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు ల్యాబ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎస్ మూర్తి తెలిపారు. మంగళవారం జిల్లా ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, డాక్టర్ మల్లికార్జున్, ఉస్మానియా ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత రాథోడ్ హాజరవుతున్నట్లు తెలిపారు. డాక్టర్లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



నిరుపేద టైలర్స్‌కు అండగా ఉంటా

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నిరుపేద టైలర్స్ కి అండగా ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని రక్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న టైలర్స్‌ని పరిశీలించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ రెడీమేట్ బట్టల షాపులు వచ్చినంక టైలరింగ్ కు ఆధారనా తగ్గిపోయిందని ప్రతి ఒక్కరు టైలరింగ్ కార్మికులకు అండగా ఉండి వారికి ఉపాధి దొరికే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు జనార్ధన్, శ్రీని వాసు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమ్మర్ స్పెషల్ బంపర్ ఆఫర్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రముఖ ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రేత బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమ్మర్ స్పెషల్ బంపర్ ఆఫర్ ను ప్రకటించింది. మంగళవారం ఎంజీరోడ్డులోని షోరూమ్‌లో నటీమణులు శ్రవంతి చొక్కారపు, చాందిని భగవంత్, ప్రసన్న, ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ ఉర్మిల చౌహాన్ లు ఈ బంపర్ ఆఫర్ డ్రాను ప్రారంభించారు. ఈ బంపర్ ఆఫర్ డ్రాలో రూ. 50 లక్షల విలువ చేసే క్యాష్ ప్రైజ్, 30 ఆల్టో కే 10 కార్లు వినియోగదారులకు అందిస్తున్నట్టు బజాజ్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ కరణ్ బజాజ్ వెల్లడించారు. ఏసీలు, కూలర్స్‌పై ఆకర్షణీయమైన క్యాష్ బ్యాక్ ఆఫర్లతో పాటు సులభమైన నెలసరి వాయిదాలు చెల్లించే సౌలభ్యాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. ఏపీ, తెలంగాణలోని అన్ని స్టోర్ లలో ఈ ఆఫర్ లు వర్తిస్తాయని చెప్పారు.

13న రాయప్రోలు సుబ్బారావు జయంతి వేడుకలు



- వంశీ రామరాజు

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 13 న శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై విఖ్యాత భావ కవితా యుగ కర్త ఆచార్య రాయప్రోలు సుబ్బారావు 132 వ జయంతి వేడుకలు వంశీ ఇంటర్నేషనల్ నిర్వహణ లో జరుపుతున్నట్టు సంస్థ స్థాపకుడు వంశీ రామరాజు తెలిపారు. మంగళవారం పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రధాన అతిథులుగా నట, దర్శక, రచయిత తనికెళ్ల భరణి, గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు పాల్గొని సంస్థ పక్షాన తొలి అచ్చ తెలుగు అవధాని డాక్టర్ పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్‌కు రాయప్రోలు వంశీ జాతీయ సాహితీ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరిస్తారని తెలిపారు. రాయప్రోలు సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొంటారని, సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వై.ఎస్.రామక్రిష్ణ బృందంచే సినీ సంగీత విభావరి ఉంటుందన్నారు.

అంచనా కమిటీ సభ్యులుగా ప్రో.భూక్య.రాజం



నవతెలంగాణ-ఓయూ

కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మంత్రిత్వ శాఖ నిపుణుల అంచనా కమిటీ సభ్యులుగా ప్రో భూక్య రాజం ఎంపికయ్యారు. ప్రో.రాజం యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ గా ఆయన సేవలు అందిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పందిమడుగు గ్రామం ధూప్యా తాండాకు చెందిన భూక్య రాజం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ కమిటీ సభ్యులుగా గత రెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. వారి ఎన్నిక పట్ల పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

గోల్డ్ మెడల్ సాధించిన క్వీన్ విక్టోరియాకు ఒక్క పైసా ఇవ్వని ప్రభుత్వాలు..

- దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

సెర్బియా బెల్ గ్రేడ్ జరిగిన ఓపెన్ వాటర్ వరల్డ్ ఫిన్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2023 లో భారతదేశం నుంచి మహిళా విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన దళిత క్రైస్తవురాలు క్వీన్ విక్టోరియాకు గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెకు ఒక పైసా కానీ గజం స్థలం కానీ ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వలేదని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్ అన్నారు. కేవలం దళితురాలు అయి నందుకే ఈ వివక్షత ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని విమర్శించారు. మంగళ వారం తార్నాకలో తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుంచి బాక్సింగ్ పోటీలో విజేత అయిన జరీన్ కు అన్ని రకాలుగా ఆదుకున్న ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితురాలు దళిత క్రైస్తవురాలైనందుకు విక్టోరియా పట్ల వివక్షత చూపించిందని ఆరోపించారు. ఈ అమ్మాయి పాలమూరు కు చెందిన అమ్మాయి కాగా అదే పాలమూరుకు చెందిన గత క్రీడాశాఖ మంత్రి కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి, క్రీడా శాఖమంత్రి రేవంత్ రెడ్డి కానీ తగు న్యాయం చేయాలని కోరారు ఆమెకు రావలసిన ఉద్యో గం, ప్రోత్సాహంగా నిధి, ప్రభుత్వ భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు.



అదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా సభకు..

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహిళా సదస్సు కార్యక్రమానికి సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు డివిజన్లకు సంబంధించి డివిజన్‌కు వందలాది మహిళలు బస్సులలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదాం. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సభకు తరలి వెళ్లారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ రాష్ట్రంలో ఖాళీ అవుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాలు అండగా నిలిచిన మెజారిటీ ఎంపీ లను గెలిపించాలని సంతోష్ కోరారు.



అమిత్ షా కార్యక్రమంలో పాల్గొన్న చేతన

నవతెలంగాణ-ఓయూ

ఎల్బీ స్టేడియంలో మంగళవారం జరిగిన బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం సమావేశంలో కేంద్ర హోం సహకార శాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, హబ్సిగూడ మహిళా నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఏడేండ్ల ఫార్మా తర్వాత డిజిటల్ మార్కెటింగ్..



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో తన వృత్తిని ప్రారంభించిన పద్మ, గోకరాజు రంగరాజు కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. ల్యాబ్‌లలో కీలకమైన క్లినికల్ రీసెర్చ్ నిర్వహించారు. ఏది ఏమైనప్పటికీ, మంచి అవకాశాలు, సజనాత్మకత కోసం ఆమె అంతరంగం బలంగా పెరిగింది. ఆమె తీసుకున్న అత్యంత ధైర్యమైన నిర్ణయం తీసుకు నేలా ఆమెను ప్రోత్సహించింది. ఈ సందర్భంగా పద్మ తన అనుభవాలను పంచుకున్నారు. "ఈ అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించి, నేను మార్పు, అవకాశాల కూడలిలో ఉన్నాను. నేను ఫార్మా కాలజీలో పని చేసే వాడిని, ల్యాబ్‌లలో పరిశోధనలు, బోధన చేస్తూ నా రోజులు గడిపాను. కానీ నేను చేస్తున్న పనికి మించి నా అభిరుచులు పెరిగినట్టు నాకు అనిపించింది. నేను అప్‌గ్రాడ్ సహాయంతో డిజిటల్ మార్కెటింగ్ ప్రపంచంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడు పెద్ద మార్పు జరిగింది. కత నిశ్చయంతో, నేర్చుకోవాలనే బలమైన కోరికతో, నేను ఎంబీసీఏ ద్వారా డిజిటల్ మార్కెటింగ్‌లో అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్ కోసం సైన్ అప్ చేశాను. ఈ నిర్ణయం నాకు సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. తనను తాను తిరిగి ఆవిష్కరించుకోవడానికి ఇది ఎప్పుడూ ఆలస్యం కాదని నేను గ్రహించాను. సరైన మార్గదర్శకత్వం, నిరంతర అభ్యాసానికి నిబద్ధతతో, ఎవరైనా కెరీర్ మార్పులను విజయవంతంగా నావిగేట్ చేయగలరు" అని ప్రియా జోడించారు.



సీపీఆర్ఓ సెక్షన్ ఉద్యోగులకు ఘన సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం సీపీఆర్ఓ సెక్షన్ లో మహిళ ఉద్యోగులను సీపీ ఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, ఏ.పీ.ఆర్.ఓ జీవన్ కుమార్ ఘనంగా సన్మానించారు. మహిళా ఉద్యోగుల పర్యవేక్షకులు, శైలజ, పద్మ, ఆఫీస్ సబ్-ఆర్డినేటర్ లత, ఉద్యోగులను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రమేష్, సీనియర్ అసిస్టెంట్లు మహమ్మద్ మోహిసిన్, రోహిత్, టైపిస్టులు, ఓ.ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ బస్సులు వచ్చేశాయ్!

- తొలిసారిగా ఈవీ బస్సులు
- నగరవాసులకు కాస్త ఊరట
- ఈ బస్సుల్లోనూ మహాలక్ష్మి పథకం వర్తింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఆర్టీసీ తొలిసారిగా ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో ఎక్స్ ప్రెస్ నాన్ ఏసీ బస్సులను వాడకం లోకి తెచ్చింది. మహాలక్ష్మి పథకం వర్తించే ఈ 22 బస్సులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. 12 మీటర్ల పొడవుగల ఈ బస్సుల్లో 35 సీట్ల సామర్థ్యం ఉంది. ఈ బస్సుకు ఒక్కసారి చార్జింగ్ చేస్తే 225 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సౌలభ్యం ఉంది. 3 నుంచి 4 గంటల్లో ఫుల్ చార్జింగ్ అవుతుంది. బస్సుల్లో సెల్ ఫోన్ చార్జింగ్ సదుపాయం కూడా ఉంది.

అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్న మొత్తం 500 బస్సులు ఆగస్టు నాటికి రానున్నాయి. ఇవన్నీ నాన్ ఏసీ బస్సులే. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో వస్తున్న బస్సులని గ్రేటర్ అధికారులు చెబుతున్నారు. ఈ బస్సుల్లో కూడా మహిళలు ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. నగరంలోని అన్ని ప్రాంతాలకు నడుస్తాయి. బీహెచ్‌ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లు తీసుకున్నారు. మరోవైపు ఆర్టీసీ సొంతంగా 565 డీజిల్ బస్సులు సమకూర్చుకుంటోంది. ఇందులో 125 మెట్రో డీలక్స్‌లుంటాయి. ఇవన్నీ జూన్‌లో అందుబాటులోకి వస్తాయి. మరో 440 బస్సుల్లో 300 మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు కాగా 140 ఆర్డినరీ బస్సులు.

హైదరాబాద్‌లో నగర వాసుల కోసం క్రమంగా ఈవీ బస్సులను తీసుకుని రావాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మొదటి విడతలో ఆరు నెలల క్రితం 25 బస్సులు రాగా, తాజాగా మరో 22 ఈవీ నాన్ ఏసీ బస్సులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ బస్సులను మహాలక్ష్మి పథకానికి వర్తింపజేయడంతో మహిళలకు కాస్త ఊరట లభించనుంది. ఇకపోతే మిగిలిన 453 బస్సులను మార్చి చివరి నాటికి తీసుకురావాలని యోచిస్తున్నారు. గ్రేటర్‌లోని మొత్తం 29 డిపోలకు సంబంధించిన 2850 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకు రావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.



భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. మౌలాలి హజ్రత్ కొహి మౌలాలి (ర.త) దర్గా భక్తుల సౌకర్యం కోసం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెంది తో పాటు ప్రాజెక్ట్ సీ.ఇ. దేవానంద్, ఎస్.ఈ రవీందర్ రాజు, జోనల్ కమిషనర్‌లతో కలిసి కమిషనర్ దర్గా అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ద్వారా దర్గా అభివృద్ధి పనులను రెండు దశలో చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. దర్గాకు వచ్చే భక్తుల కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు మొదటి దశలో చేపట్టిన రిటైనింగ్ వాల్‌తో పాటు రోడ్డు, మిడిల్ ల్యాండింగ్ వాహనాలను నిలిపేందుకు 1000 చదరపు మీటర్ల పార్కింగ్ పూర్తి చేశామని, రెండో దశలో రిటైనింగ్ వాల్ తో పాటుగా రోడ్డు నిర్మాణానికి పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు 50 శాతం పూర్తయ్యాయని, మిగతా పనులను యుద్ధప్రతి పదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు కమిషనర్ వెల్లడించారు. కాంట్రాక్టర్ సగం పనులు చేసి నిలిపి వేశారని దర్గా నిర్వాహకులు కమిషనర్‌కు వివరించారు. అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయించాలని ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని కమిషనర్ తెలిపారు.

ఓయూలో డైనింగ్ బ్లాక్ ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం నిర్మించిన డైనింగ్ బ్లాక్‌ను మంగళవారం ఓయూ వీసీ ప్రొ. రవిందర్ ప్రారంభించారు. 4 వేల 596 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించిన ఈ భవనంలో ఒకేసారి 237 మంది విద్యార్థులు కూర్చుని భోజనం చేయవచ్చని తెలిపారు. సుమారు రూ. 39.5 కోట్ల వ్యయంతో 500 మంది విద్యార్థులకు సరిపోయే హాస్టల్ భవన నిర్మాణం కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని చెప్పారు. జీ + 3 అంతస్తుల్లో 1.59 ఎకరాల్లో 133 గదులతో ఈ హాస్టల్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న హాస్టళ్ల నిర్మాణం పూర్తైతే మరో 20 ఏండ్ల వరకు విద్యార్థుల వసతికి ఇబ్బందులు ఉండవని అన్నారు. హాస్టల్ మెస్ భవన ప్రారంభ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొ. శ్రీరాం వెంకటేశ్ తో పాటు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. పి. చంద్రశేఖర్, ప్రొ. మంగు, ఇంజినీరింగ్ కళాశాల వసతి గృహాల వార్డన్లు ఆయా విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాస్మోటిక్ ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు..

- నటి మంచు లక్ష్మి
- బంజారాహిల్స్‌లో కాస్డెర్మా ప్రారంభం



నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యతో కాస్మోటిక్ ప్రపంచంలో ఓ ప్రత్యేక ఖ్యాతిని సంపాదించడంతో పాటు భారతదేశంలో విప్లవాత్మకమైన మార్పులను కాస్డెర్మా శిక్షణ సంస్థ సృష్టిస్తుందని ప్రముఖ నటి మంచు లక్ష్మి తెలిపారు. మంగళవారం బంజారా హిల్స్ రోడ్ నంబర్ 12లో సౌందర్య పరిశ్రమలో గణనీయమైన అభివృద్ధితో, అధిక-నాణ్యత సౌందర్య యంత్రాలు చర్మ సంరక్షణ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన కాస్డెర్మాను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకురాలు సంగీతతో కలిసి ప్రారంభించారు. అనంతరం సంగీత మాట్లాడుతూ... "కాస్డెర్మాను హైదరాబాద్‌కు తీసుకురావడం అధునాతన సౌందర్య పరిష్కారాలు విద్యను ఇక్కడ అందుబాటులో ఉంచడమే లక్ష్యమన్నారు. నూతన అధ్యాయాన్ని సూచిస్తుందని.. ఈ అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలతో నిపుణులను సన్నద్ధం చేయడం ద్వారా అందం వెల్‌నెస్ సేవల్లో బెంచ్‌మార్క్‌ని నెలకొల్పాలన్నదే లక్ష్యమని తెలిపారు. ప్రముఖ వైద్యులు, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలైన మహిళామణులు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళల ప్రగతి సాధ్యం



నవతెలంగాణ-కల్చరల్

తల్లిదండ్రులు వారి ఆడ బిడ్డలను విద్యావంతులుగా తీర్చి దిద్దాలని అప్పుడే మహిళల ప్రగతి సాధ్యమని నేటి నిజం సంపాదకుడు బైస దేవ దాస్ అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై జీ.వీ ఆర్.కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలకు చెందిన వారికి నవ రత్న మహిళా పురస్కా రాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బైస దేవదాస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివక్షత ఎదుర్కొంటున్న సందర్భాల్లో వారు హక్కుల సాధన కోసం పోరాటం చేసినందున అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చ్ 8 తేదీ గా గుర్తిం చారని చెప్పారు. సావిత్రీ బాయి పూలే స్త్రీ విద్య కోసం కృషి చేశారని ఆమెను స్ఫూర్తి గా గ్రహించాలనీ సూచిం చారు. కళా పోషకుడు చిల్ల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించిన సభలో డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, రామ రాజు శ్రీనివాస్, లక్ష్మి శ్రీనివాస్ , వీర భోగ వసంత రాయలు, కె.విజయ లక్ష్మి తదితరులు పాల్గొనగా సంస్థ స్థాపకుడు వెంకట రెడ్డి స్వాగతం పలికారు.

పురస్కా రాలు రచయిత్రి శశి బాల డిజైనర్ కరుణ శ్రీ, సినీ రచ యిత్రి శ్రీజ,భక్తి గీతాలు గాయని రామ మహేశ్వరి, వైద్యు రాలు అరుణా రెడ్డి,హరి కథ గాయని పద్మా లయ, నటి సాయి సుప్రియ, సమాజిక వేత్త గాయత్రి అందుకొన్నారు

జీవితంలో రాణించాలంటే విద్యలో రాణించాలి



- శంకర్ విద్యాలయం కరస్పాండెంట్ గోరకంటి చంద్రశేఖర్

నవతెలంగాణ-ఓయూ

జీవితంలో రాణించాలంటే విద్యార్థులు విద్యలో రాణించాల్సిన అవసరం ఉందని శంకర్ విద్యాలయం కరస్పాండెంట్ గోరకంటి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం బీజేఆర్ నగర్ లో శంకర్ విద్యాలయ, 9వ తరగతి విద్యార్థులు, 10వ తరగతి విద్యార్థులు, స్కూల్ స్టాఫ్, మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో 2023 - 24 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ వీడ్కోల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, స్కూల్ టీచర్లకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఒత్తిడి మాయం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు




- పాలమూరు నిరుద్యోగ ఫోరం అధ్యక్షులు చుక్క రవికుమార్

నవతెలంగాణ-ఓయూ

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబ్ నగర్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి తమ మద్దతు ఉంటుందని పాలమూరు నిరుద్యోగ ఫోరం అధ్యక్షులు చుక్క రవికుమార్ స్పష్టం చేశారు. మంగళవారం ఓయూలో పాలమూరు నిరుద్యోగ ఫోరం అధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం ఇస్తామని బీఆర్ఎస్ మోసం చేసిన పదేండ్ల తర్వాత కాంగ్రెస్ పాలన రావడం కరువు నేల మీద వర్షం కురిసినంత ఉత్సాహాన్ని ఇస్తున్నట్టు చెప్పారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తొలి మూడు నెలల్లోనే 32 వేల ఉద్యోగాలు ఇవ్వడం, మరిన్ని నోటిఫికేషన్లకు రంగం సిద్ధం చేశారని తెలిపారు. కావున మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించామన్నారు. వందకు వందశాతం వంశీచంద్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యాధికుడు, విద్యార్థి స్థాయి నుంచి రాజకీయాల్లో ఉంటూ యువత కోసం, భవిత కోసం పోరాడిన నాయకుడుగా నిరూపించుకున్న వంశీచంద్ రెడ్డి కి మద్దతుగా నిలవడం అంటే తమను తాము బలపరుచుకున్నట్టే అనే అభిప్రాయం యువత అందరిలోనూ ఉందన్నారు. ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులుగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా విద్యార్థి, యువత అభ్యున్నతి కోసం వంశీచంద్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. అదే విధంగా లక్ష ఎకరాలకు నీరందించే నారాయణపెట్-కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం ఎంతో కృషి చేశారన్నారు. మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలన్నా, పార్లమెంటులో మన గొంతుక వినపడాలన్నా వంశీచంద్ రెడ్డితోనే సాధ్యమని.. అందుకే మరో ఆలోచన లేకుండా మద్దతివ్వాలన్న నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పాలమూరు యువత ఎక్కడున్నా కూడావంశీ చంద్ రెడ్డికి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాఘవేంద్ర, ఓంకార్, సుధాకర్, శంకర్, నరేష్, కురుమయ్య, జానకిరామ్, సురేష్, విష్ణువర్ధన్, ప్రవీణ్ రెడ్డి, లింగన్న, జనార్ధన్ రెడ్డి,పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి



నవతెలంగాణ-అల్వాల్

ఆస్పత్రిలో పనిచేస్తున్న ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీఎస్‌ఆర్ హాస్పిటల్‌లో కంపౌండర్, ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న రాము (27) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెం దాడు. మృతుని బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు మానసిక ఆరోగ్యంపై ధైర్యంగా మాట్లాడాలి

- మానసిక వైద్య నిపుణులు డా.నితిన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మానసిక ఆరోగ్య సమస్యలపై మహిళలు ధైర్యంగా మనసు విప్పి మాట్లాడాలని మానసిక వైద్య నిపుణులు డా.నితిన్ కొండాపురం అన్నారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట వారు అమీర్ పేట మెట్రో స్టేషన్ లో మహిళలు మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళలలో నానాటికి పెరుగుతున్న ఒత్తిడి తో పాటూ వారు వారి మానసిక ఆరోగ్య సమస్యను బయటకి చెప్పుకోవడానికి సంకోచపడే పరిస్థితులలో వారికి మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిపించడానికి చేపట్టిన అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సెషన్స్, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించే కరపత్రాల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా డా.నితిన్ కొండాపురం మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యలపై మనసు విప్పి మాట్లాడడం ఎంతో అవసరమన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలలాగే మానసిక ఆరోగ్య సమస్యలు కూడా చికిత్సతో నయం అవుతాయని వీటి గురంచి మాట్లాడడం తప్పేమీ కాదన్నారు. అవసరమైన సందర్భాలలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.మానసిక ఆరోగ్యంపై ఉన్న పలు అపోహలను పక్కన పెట్టి దాని గురించి మాట్లాడుకోవడం చేయాలని సూచించారు. ఒత్తిడితో పెరిగే మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. ఈ క్యాంపులో భాగంగా వైద్యులు షుమారు 40 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేశారు. భవిష్యత్తులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ నిర్వహించే కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుల శ్రమదానం..

- గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతు





నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ఆర్మీ నగర్ బ్రిడ్జి వద్ద శిథిలమైన రోడ్డుకు మరమ్మతు చేసి శభాష్ అనిపించుకున్నారు. నిత్యం వాహనాలు ఆపి చలాన్ వేయడమే వారి డ్యూటీ అనుకోకుండా గుంతలు పడ్డ రోడ్లపై వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించారు. తిరుమలగిరి ట్రాఫిక్ కానిస్టేబుళ్లు సూరజ్, గంగారం, లింగా రెడ్డి, రమేష్, రాజబాబు, కుటుంబరావులు.. రోడ్డుపై ఉన్న గుంతలన్నీ మట్టితో పూడ్చివేసి మరమ్మతులు చేసి వాహనదారులతో శభాష్ అనిపించుకున్నారు గుంతలుపడి రోడ్డుపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహించారని పలువురు వాహనాదారులు ఆరోపించారు. అయితే ట్రాఫిక్ పోలీసులు తమ ఇబ్బందులను గుర్తించి శమదానం చేసే వారి సత్తా నిరూపించుకున్నారన్నారు.

ఉప్పల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన శాంతి భద్రతలు అందేలా చూడాలి

- కార్పొరేటర్ సుభాష్ నాయక్ ● మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి పీఎస్ పరిధిలోని ప్రజలకు మెరు టగైన శాంతి భద్రతలు అందేలా నూతన సీఐ గోవింద్‌రెడ్డి బృందం చూడాలని పీర్జాది గూడ కార్పొరేషన్ రెండో డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ కోరారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ వాసులతో కలిసి సీఐని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ కాలనీ అధ్యక్షులు రాధాకిషన్, ధరణి కాలనీ అధ్యక్షులు మంచాల ప్రకాష్, డివిజన్ కార్యదర్శి వి. శ్రీనివాస్, కూరెళ్ల ఉపేందర్, గంగులు, బాల్‌రెడ్డి, శ్రీనాథ్, వెంకటయ్య, శేఖర్ గౌడ్, లింగాల శ్రీనివాస్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని ఎస్ఆర్‌డీజీ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విజేతలకు మంగళవారం బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మూఢనమ్మకాలతో నష్టపోవద్దని, శాస్త్ర విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదిగి నూతన ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. పెన్సిలిన్‌ను కనుగొన్న అలెగ్జాండర్ ఫ్లెమింగ్‌ను స్ఫూర్తి తీసుకోవాలన్నారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన అన్ని విభాగాలు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లను వినియోగం తగ్గించి పుస్తకాలు చదవడంతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. తెలుగు విభాగంలో సాత్విక్, విజయ్, హిందీ విభాగంలో అభిజ్ఞ, ప్రజ్ఞాప్రియ, ఇంగ్లీష్ విభాగంలో సంజన, నిత్య మ్యాథ్స్ విభాగంలో స్వీటీ, ప్రజ్వల, సైన్స్ విభాగంలో ముఖేష్, అశ్మిత,సోషల్ విభాగంలో తేజస్విని, వైష్ణవిలకు సైన్స్ పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. స్కూలు లైబ్రరీకి విశ్వం, జీవం, మానవుడు అనే విజ్ఞాన పుస్తకాలను అందజేశారు. ప్రిన్సిపాల్ శోభారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపయోగపడే బహుమతులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు.

పన్నులు 100 శాతం వసూలు చేయాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

పన్నులు 100 శాతం వసూలు చేయాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మెన్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ 100శాతం వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు, లైసెన్స్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు.2023-24 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను బకాయి ఉన్న వారికి రెడ్ నోటీస్ జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్రకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుకు మించిన మూలధనం మరొకటి లేదు



- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి
- పేద విద్యార్థిని చదువుకు రూ.50 వేల సాయం అందజేత

నవతెలంగాణ-బోడుప్పల్

ఈ ప్రపంచంలో చదువును మించిన మూలధనం మరొకటి లేదని, అందుకే ఎన్ని కష్టాలు వచ్చినా చదువును ఆపొద్దని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన డి. వెంకటేష్, పద్మ దంపతుల కుమార్తె మనీష తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో చదువు మధ్యలోనే ఆపేసింది. దీంతో తనకు నచ్చిన చిత్రలేఖనం, వాల్ పెయింటింగ్‌లో మంచి ప్రావీణ్యత కనబరుస్తున్నదని మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పీర్జాదుగుడ మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థిని మనీషాకు రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా మనీష మేయర్, కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, పోచయ్య, అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్‌రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, జావీద్‌ఖాన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. నెహ్రూనగర్ కాలనీ బ్లాక్-2లో రూ.10లక్షలతో భూగర్భ డ్రయినేజీ, సూర్యనగర్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, ఓల్డ్ మల్లాపూర్‌లోని పీర్ల కొట్టం, (చింత చెట్టు వద్ద) రూ.27 లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా రూ.85 వేల కోట్లతో రైల్వే పనులు శంకుస్థాపన కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, దేవేందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు ఎం. లక్ష్మణ్ గౌడ్, నాథం, నర్సింగరావు, చల్లా ప్రభాకర్, నాగమణి, రైల్వే అధికారులు శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ దిలీప్ కుమార్, సిన్హా, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశాల పెండింగ్ డబ్బులు చెల్లించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశావర్కర్‌లకు 2022-2023కు చెందిన లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామిని యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి కల్యాణి ఆశాలతో కలిసి వినతిపత్రం అందజేశారు. లెప్రసీ ఎల్‌సీడీ సర్వేలో వస్తున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెలా రెండో తేదీన పారితోషికాలు చెల్లించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచే లెప్రసీ సర్వే చేయాలని చెబుతున్న అధికారులు దానికి సంబంధించిన మెటీరియల్, సర్వే ఫామ్స్ ఆశాలే డబ్బులు పెట్టి కొనుక్కోవాలని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు. మగవారిని చెక్ చేసేందుకు సర్వేలో మేల్ వర్కర్‌ను పెట్టుకోవాలా? వద్దా? అనే దానిపై స్పష్టత ఇవ్వలేదని చెప్పారు. 2022-2023 సంవత్సరాల్లో లెప్రసీ సర్వేకు సంబంధించి జిల్లా అధికారులు డబ్బులు చెల్లించలేదని తెలిపారు. అవి చెల్లించకుండా మళ్లీ సర్వే చేయాలనడం సరికాదనీ, ఆ డబ్బులను తక్షణే చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వే ఫామ్స్ అందజేయాలనీ, సర్వే పని గంటలను కూడా మార్చాలని సూచించారు. ఎల్‌సీడీ ఆన్‌లైన్ సర్వే ఆశాలతో చేయించకూడదని, ఆశా కార్యకర్త విధులను మాత్రమే ఆశలతో చేయించాలని, నిర్దిష్టంగా మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాధ, జిల్లా కమిటీ నాయకురాలు మంగ, లలిత, కవిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి కాలనీవాసులకు రోడ్డును త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీ ఉపాధ్యక్షులు అంజయ్య గౌడ్, సెక్రటరీ మల్లారెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, రాజు, చారి, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను నిలిపేయాలి

- తహశీల్దారుకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత రాపోలు ఉపేందర్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు3లోని ప్రభుత్వ భూమిలో చేపట్టిన ఇంటి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ బోడుప్పల్ కంటెస్టేడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం మేడిపల్లి తహశీల్దారు ఎస్.ఎం హసీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సర్వే నెంబరు 3లోని ప్రభుత్వ స్థలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ ప్రోద్బలంతో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. అట్టి నిర్మాణాన్ని నిలిపివేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

మెప్మా ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందాలి



- కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి
- ఆత్మీయ సమ్మేళన సభకు తరలిన మహిళలు

నవతెలంగాణ-జవహర్‌నగర్

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా మహిళలు పేదరికం నుంచి స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా ఎదగాలని జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళన సభకు వెళ్లే బస్సును జెండా ఊపి ప్రారంభించారు.

జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం నుంచి మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రతినిధులు, సభ్యులు సభకు బయలు దేరారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డి కృషితోనే గ్రామాలు అభివృద్ధి



- ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి
- డబిల్‌పూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -మేడ్చల్

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కృషి వల్లే గ్రామాలు అభివృద్ధి చెందాయని మేడ్చల్ ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో సీడీపీ నిధులు రూ.10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లారెడ్డి కృషి వల్ల డబిల్‌పూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. స్థానిక మాజీ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి డబిల్‌పూర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం కావాలని కోరిన వెంటనే ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సీడీపీ నిధుల నుండి రూ.10 లక్షల అందజేశారని చెప్పారు. గ్రామ అభివృద్ధికి ఏ అవసరమున్నా నిధులు విడుదల చేసిన మల్లారెడ్డికి గ్రామస్తులందరూ రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, జిల్లా కోఆప్షన్ సభ్యుడు గౌస్, ప్రత్యేక అధికారిని వినూత్న రెడ్డి, ఎంపీటీసీ హేమలత, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మాజీ సర్పంచ్ లు రాజమల్లారెడ్డి,గీత భాగ్య రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు అశోక్, సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు హరిబాబు, రామోదర్ రెడ్డి,రేణుక శ్రీనివాస్, కె.శ్రీనివాస్, స్వప్న శ్రీనివాస్, నాయకులు తలారి అశోక్,భాగ్య రెడ్డి, రాజమల్లేష్, ఉస్మాన్, ప్రసాద్, రాంచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో బన్సాల్ పరివార్ ఐక్యత మేళా



నవతెలంగాణ-అల్వాల్

బన్సాల్ పరివార్ ఐక్యత కోసం 'మేళా శ్యామ్ కా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మనీష్ బన్సాల్, సురేంద్ర బన్సాల్‌లు తెలిపారు. మంగళవారం అల్వాల్‌లో వారు మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెల 16వ తేదీన కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో బన్సాల్ పరివార ఆధ్వర్యంలో "మేల శ్యామ్‌కా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, మైనంపల్లి హనుమంతరావును ఆహ్వానించామని తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి..!

- అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి సమస్యలేదని చెప్పి చిన్నారిని బలిగొన్న వైనం
- ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ డాక్టర్లు టైంపాస్ చేస్తున్నారని ఆరోపణ



నవతెలంగాణ-మేడ్చల్



వైద్యుల నిర్లక్ష్యంతో అప్పుడే పుట్టిన చిన్నారి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పట్టణంలోని ప్రజ్ఞ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణానికి చెందిన సంకీర్తన అనే మహిళ గర్భం దాల్చిన మొదటి నెల నుంచి గత తొమ్మిది నెలలుగా ప్రజ్ఞ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుంది. తొమ్మిది నెలలు నిండడంతో సోమవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు సాధారణ డెలివరీ చేస్తామని చెప్పారు. కాగా మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు ఎక్కువై ప్రసవమైన నిమిషం వ్యవధిలోనే పుట్టిన శిశువు చనిపోయింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యుల నిర్లక్ష్యం వల్లే ముక్కుపచ్చలారని తన పాప చనిపోయిందని శిశువు తండ్రి శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఏ సమస్య వల్ల తన పాప చనిపోయిందో గుర్తించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స చేసే సమయంలో జూనియర్ డాక్టర్లు మాత్రమే ఉన్నారని సీనియర్ గైనకాలజిస్ట్ అందుబాటులో లేరని బాధితులు ఆరోపించారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పేషెంట్లను గాలికి వదిలేసి ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ టైం పాస్ చేస్తున్నారని వాపోయారు. ఇదే విషయమై డాక్టర్ సరళని వివరణ కోరగా నార్మల్ డెలివరీ చేసే సమయంలో పాప మెడకు పేగు చుట్టుకొని రక్త ప్రసరణ ఆగి ఊపిరాడకుండా చనిపోయిందని వివరణ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు నార్మల్ డెలివరీ జరిగే సమయంలో చాలా అరుదుగా జరుగుతాయని అన్నారు.

'పది' విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులు పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రముఖ న్యాయవాది నక్క మల్లికార్జున్ అన్నారు. మంగళవారం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లతో పాటు పరీక్ష కిట్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కుమార్ యాదవ్, అనంత్‌రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.15 కోట్లతో పరారైన మిషన్ భగీరథ ఏఈ రాహుల్ అరెస్టు



నవతెలంగాణ-కీసర

పనులు ఇప్పిస్తానని చెప్పి రూ. 15 కోట్లు వసూల్ చేసి పరారైన మిషన్ భగీరథ కీసర మండల ఏఈ రాహుల్ అరెస్టు అయ్యాడు. ఈ ఘటన మేడ్చల్ జిల్లాలో ని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం కీసర మండల మిషన్ భగీరథ పథకంలో ఏఈగా పనిచేస్తున్న రాహుల్ పనులు ఇప్పిస్తానని ప్రయివేట్ కాంట్రాక్టర్ల నుంచి అప్పనంగా భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి 8 నెలల నుంచి పరారీలో ఉన్నాడు. పరాయిదేశం పారిపోయే క్రమంలో ఢిల్లీ విమానాశ్రయంలో పోలీసులకు పట్టుబడ్డాడు. రూ. 15 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు కీసర పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని బాధిత కాంట్రాక్టర్లు కీసర పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. రాహుల్ భార్య ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్‌లో ఏఈ కాగా తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులుగా తెలిపారు.

మహంకాళి ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడిగా మహేందర్



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని మహంకాళి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా మంచాల మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహంకాళి ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించిన గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. మహంకాళి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

రోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మోహన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రభుత్వ స్థలాన్ని, రోడ్డును ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బొక్కోనిగూడకు చెందిన ఎంపాల మోహన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డిలు మంగళవారం కలెక్టర్ ఫిర్యాదు చేశారు. రోడ్డును ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించడం వల్ల ప్రజల రాకపోకలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే ప్రహరీ గోడను తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఐటీమంత్రి శ్రీధర్ బాబు రూ.38 లక్షలను మంజూరు చేశారు. ఈ ఆర్డర్ కాపీని మంగళవారం నాగారం మున్సిపల్ కమిషనర్‌కు నాగారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు, అందుకు కృషి చేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట దమ్మాయిగూడ అధ్యక్షులు ముప్ప రామారావు పాల్గొన్నారు.

సీఐ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పత్తి కుమార్



నవతెలంగాణ-కాప్రా

జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన సీఐ నాగరాజును కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగం కిరణ్, పాతకోటి రామలింగం, సందీప్ గౌడ్, నవీన్,రాజు పాల్గొన్నారు.

శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన ఎంసీపల్లి కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-శామీర్‌పేట

ఇటీవల శామీర్‌పేట సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనాథ్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘం అధ్యక్షులు తూము వేణు గోపాల్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు మర్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి నాయకుడు ఉద్దమర్రి గ్రామ మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ , మూడు చింతలపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గుర్రం బస్వా రెడ్డి , మండల కోశాధికారి మర్యాల వీరేశం గుప్తా, ఎంసీ పల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కటికేల వైద్య నాథ్ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీనగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలోని, 40 ఫీట్‌ల రోడ్డులో డ్రయినేజీ సమస్యగా ఉందని, కాలనీ ప్రజలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, కార్పొరేటర్ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలోని నలభై ఫీట్ల రోడ్డులో గతంలో నిర్మించిన డ్రయినేజీ వ్యవస్థ చిన్నగా ఉండడంతో నిత్యం నిండిపోయి ప్రజాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీలో నివాసాలు పెరిగినందున ప్రజల అవసరాల దృష్ట్యా పెద్ద డ్రయినేజీ వ్యవస్థ నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీలలో మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధి లోని పవర్ నగర్, చిత్తారమ్మ నగర్, ఖైత్లాపూర్‌లలో 300 ఎంఎం డయా పైప్ లైన్లు, అంజనేయ నగర్‌లో 450 ఎంఎం డయా పైప్ లైన్ల పనులను కార్పొరేటర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమీ, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, బడ బందల భాస్కర్ రావు, శ్రీనివాస్ పబ్బత్తి, సురేష్ పాల్గొన్నారు.

త్వరతగతిన పనులు పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయపరచు కుంటూ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం అల్లాపూర్, మూసాపేట్ డివిజన్‌లోని రామారావు నగర్, కబీర్ నగర్, బబ్బు గూడా, రాజీవ్ గాంధీ నగర్‌లోని నాలాలను ఆయన పరిశీలించారు. ప్రధానంగా ఈ నాలాల పునరుద్ధరణ పనులు త్వరితగతిని పూర్తిచేసేలా కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదలకు తన వంతు కృషి చేస్తానన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ నాలాలను అభివృద్ధి చేయాలని పనులు సత్వరమే పూర్తి చేయకపోతే రాబోయే వర్షాకాలంలో నాలాలు పొంగి ఇండ్లు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియ గౌసుద్దిన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఐలయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించిన : ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళ వారం కుకట్‌పల్లి ఖాజా కుంట చెరువు వద్ద నిర్మాణం అవుతున్న ఎస్‌టీపీ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హ యాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్‌టీపీ ప్లాంట్ల నిర్మాణం కొరకు, నియోజకవర్గంలోని అనేక చోట్ల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. అలాగే కాజా కుంట చెరువు ఎస్‌టీపీ ప్లాంట్ పనులకు సంబంధించి రూ. 390 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సత్వరమే పనులు పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం జరుగుతోంద ని త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్లాంట్‌ని అందు బాటులోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ. డివిజన్ అధ్యక్షుడు సంతోష్ అధికారులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే గురుకులానికి రూ.1.50 కోట్లు కేటాయింపు

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



(ఫైల్ ఫోటో)



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే ఘట్కేసర్ గురుకుల్ భూమిని రక్షిస్తూ గురుకుల్ భూమిలో ప్రభుత్వ కళాశాలల అభివద్ధి కోసం రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్టు ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కమిటీగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ...ఘట్కేసర్ గురుకుల్ భూమిని రక్షించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురుకుల్ భూమి కబ్జాకి గరవుతుందని, గురుకుల్ భూమి చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించాలనీ, నిధులు కేటాయించి గురుకుల్ భూమిలో ప్రభుత్వ విద్యాసంస్థలను అభివద్ధి చేయాలని ఘట్కేసర్ గురుకుల్ కళాశాల నుంచి కీసర పాత కలెక్టరేట్ వరకు 60 మందితో దాదాపు 26 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించినట్టు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేసి గత ప్రభుత్వ హయాంలో ఉన్న ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందరికీ వినతి పత్రాలు ఇచ్చినట్టు తెలిపారు. తమ పోరాట ఫలితంగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల్ భూమి రక్షణ కోసం గురుకుల్ కళాశాలలో అభివద్ధి చేయడం కోసం రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్టు తెలిపారు. పేద బడుగు, బలహీన విద్యార్థులు చదువుకునే గురుకుల్ భూమిలో కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థలు నిర్మించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలు, కళాశాలల అభివద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు.

బాటసారుల దాహార్తీ తీర్చేందుకు చలివేంద్రాలు



- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బాటసారుల దాహార్తీ తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్ వద్ద భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎంతోమంది దాహార్తి తీర్చే చలివేంద్రం ప్రారంభించడం సంతోషకరమన్నారు. మానవసేవే మాధవసేవగా ముందుకు వెళుతున్న భవన నిర్మాణ కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, శ్రీకాంత్, ప్రకాష్, వేగానందం, సలీం, ఏడుకొండలు, రంజిత్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

- జన విజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు, విశ్రాంతి ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి
- నాగార్జున పాఠశాలలో "సైన్స్ ఫెస్ట్ 2024" వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని భావితరాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు, విశ్రాంత ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, మగ్దూం నగర్‌లోని నాగార్జున హైస్కూల్లో ఏర్పాటు చేసిన "సైన్స్ ఫెస్ట్ 2024" వైజ్ఞానిక ప్రదర్శనను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రావుల వరప్రసాద్,పాఠశాల చైర్మన్ బోయినపల్లి కిషన్ రావులతో కలిసి ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు శాస్త్రీయతతో తయారుచేసిన ప్రయోగాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత తరం శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని శాస్త్రీయ ఆలోచనలతో పరిశోధించాలని అప్పుడే శాస్త్రవేత్తలవుతారని ఆకాంక్షిం చారు.శాస్త్రీయ విజ్ఞాన పితామహుడు డాక్టర్ సి.వి.రామన్ ఆశయాలను పునికి పుచ్చుకొని దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలు కావాలని ఆ దిశగా ఎదగాలని వ్యాఖ్యానించారు. శాస్త్రవేత్తలు కష్టపడి చేసిన పరిశోధనల పై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. కరోనా విపత్కర సమయంలో శాస్త్రవేత్తలు కనుగొన్న ఔషధాల తోనే కరోనా వైరస్ కనుమరుగైందన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రావుల వరప్రసాద్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించే విధంగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. శాస్త్రీయ అవగాహన లేకపోతే భవిష్యత్తులో పెను ప్రమాదాలు జరగనున్నాయన్నారు. శాస్త్రవేత్తలు లేకపోతే దేశమే లేదని మన దేశం ఇప్పటికీ వెనుకబడి ఉందని భవిష్యత్తులో సైన్స్ పరంగా మన దేశం ఎంతో ఎదగాలని అందుకు నేటి తరం విద్యార్థులు కష్టపడి,ఇష్టపడి పరిశోధించాలని తెలిపారు.పాఠశాల చైర్మెన్ బోయినపల్లి కిషన్ రావు మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మొద్దని పెరుగుతున్న సైన్స్ కారణంగా మనుషుల్లోని ఆలోచన విధానం మారాలన్నారు. ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థుల్లో మేధోసంపత్తి పెరుగుతుందని అన్నారు.గత మూడున్నర దశాబ్దాలుగా తమ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగారని తెలిపారు.విద్యతో పాటు శాస్త్రీయ రంగాలలో ప్రతిభ వెలికి తీస్తే ఉన్నతులుగా ఎదుగుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కణ



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని సూరారం కాలనీలోని అంబేద్కర్ గౌడ్‌లో ఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి భారత పార్లమెంటులో నలభై ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహ రించాడు అని అన్నారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు అని తెలిపారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని సురేష్ రెడ్డి కొనియాడారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన దాత స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని దళిత, బీసీ సంఘాల నాయకులు, ప్రజా, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు జేమ్స్, దేవయ్య, శంకర్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ మహిళా అధ్యక్షురాలు మంగ, మహాలక్ష్మి, జహంగీర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఎలక్ట్రీషియన్ మృతి

నవతెలంగాణ-బాలానగర్

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ పి. నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్‌కు చెందిన నరేశ్(36) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 5న తన ద్విచక్ర వాహనంపై జీడిమెట్ల నుంచి బాలానగర్ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో ఐడీపీఎల్ కాలనీ డీమార్ట్ వద్ద అదుపు తప్పిన వాహనం కాలిబాటను ఢీకొని కిందపడడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. 108లో గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 8 న మృతి చెందాడు. ఆ సమయంలో మృతుడి వివరాలు లభ్యం కాకపోవడంతో వేలిముద్రలు సేకరించిన పోలీసులు నరేశ్‌గా గుర్తించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు సోమవారం మృతదేహాన్ని గుర్తుపట్టారు. ఈ మేరకు పోస్టు మార్గం అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీఎస్‌జేయూ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

- టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం హైదరాబాద్ ఆర్టీసీ చౌరస్తాలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్ యుజెఐ) ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కొమ్మల వాసు కుమార్, కోశాధికారిగా పాపని నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు అనుబంధంగా ఇందిరాగాంధీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఉన్న 18 జిల్లా కార్యవర్గాలకు తోడు మిగిలిన 15 జిల్లాలలో మహాసభలు నిర్వహించి కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానించారు. అదే విధంగా జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభ నిర్వహించి పూర్తిస్థాయి కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తీర్మానించారు. వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న మీడియా సంస్థలకు ప్రభుత్వపరంగా ప్రకటనలు ఇవ్వవద్దని తీర్మానించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది. దశాబ్ద కాలంగా గత ప్రభుత్వ ఎలాంటి సహకారానికి నోచుకోని తెలంగాణలోని స్థానిక పత్రికలకు ఎం ప్యానల్ మెంట్ కల్పించ డంతో పాటు అడ్వర్ టైజ్ మెంట్లు విడు దల చేయాలని తీర్మానించారు.

మత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలి

- మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మత సామరస్యం, సోదర భావంతో పండుగలు జరుపుకోవాలని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రానున్న రంజాన్, హోలీ, ఉగాది, గుడ్ ఫ్రైడే పర్వదినాలను పురస్కరించుకొని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఎన్నికలు సమీపిస్తున్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉన్నప్పటికీ చిన్నచిన్న ఘటనలు జరిగితే వాటిని రాజకీయాలకు ముడిపెట్టొద్ద న్నారు. ఎలక్షన్ కోడ్ దృష్టిలో ఉంచుకొని రాలీలకు దూరంగా ఉండాలన్నారు. అన్ని వర్గాల వారు పరమత సహనం కలిగి ఉండాలన్నారు. ఏ వర్గం వారికి అయినా ఇతరుల వలన ఇబ్బంది కర సమస్యలు తలెత్తితే పరిష్కారానికై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలక మైందని తెలిపారు. సూరారం ఎస్ హెచ్ ఓ ఏ.వెంకటేశం, పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల మత పెద్దలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాన్ని అభినందించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈమేరకు కార్పొరేటర్ నూతన కార్యవర్గాన్ని అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రానగర్ బస్తీ అసోసియేషన్ కార్యవర్గ బస్తీ అభివృద్ధిలో అధికారులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల చైర్మెన్ నరసింహ రెడ్డి నూతన అధ్యక్షులు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి అర్జున్, కోశాధికారి రాజు ముదిరాజ్‌తో పాటు కార్య నిర్వాహక సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

బతుకు తెరువు కోసం వచ్చి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బాలానగర్

ఊరిలో చేసిన అప్పులు తీర్చాలన్న తపనతో బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన వ్యక్తి మృతి చెందిన వచ్చిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ పి. నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కోంద్ర పేట గ్రామానికి చెందిన మల్లారపు సతీశ్ (40) ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పులు నగరానికి వచ్చి స్థిరపడ్డారు. అప్పులు తీర్చేందుకు ఉపాధి కోసం భార్య అంజలితో కలిసి నెల రోజుల క్రితం నగరానికి వచ్చి రాజుకాలనీలో అద్దెగదిలో ఉంటున్నారు. ఇద్దరూ హౌస్ కీపింగ్ చేసుకుంటున్నారు. వీరికి ఇద్దరు అబ్బా యిలు, ఒక అబ్బాయి పెద్దపల్లి జిల్లాలోనే ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్నారు. ఇదిలా ఉండగా అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరగడం, వచ్చే డబ్బు సరిపోకపోతుండడంతో పలుమార్లు భార్యతో చెప్పి బాధపడేవాడు. ఈ నెల 10న భార్య పనికెళ్లగా సతీశ్ ఇంట్లోనే ఉన్నాడు. అదే రోజు స్థానిక ప్రాంతంలో నివా సం ముందే తన బావ సుధాకర్‌కు ఫోన్ చేసి ఎంత కష్టపడినా అప్పులు తీర్చలేకపోతున్నానని, ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ పెట్టేశాడు. అతను హుటా హుటిన సతీశ్ ఇంటికి చేరుకోగా అప్పటికే గుర్తుతెలియని రసాయనం తాగి పడి పోయి ఉన్నాడు. వెంటనే అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స అందించి తాగిన రసాయనాన్ని కక్కించారు. మంచినీరు మాత్రం తాగొద్దని వైద్యులు సూచించినా అప్పటికే చనిపోవాలని నిర్ణయించుకున్న సతీశ్ ఎవరూ లేని సమయంలో పక్కనే బకెట్లో ఉన్న నీరు తాగడంతో చికిత్స పొందుతూ తెల్లవారుజాము న తుదిశ్వాస విడిచాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దోబీఘాట్ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీలో నిర్మాణ పనుల్లో భాగంగా కాలనీ పరిధిలోని దోబీఘాట్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 40 లక్షలతో నిర్మిస్తున్న కమిటీ హాల్ భవన నిర్మాణ పనులను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డీఈ శ్రీదేవితో కలిసి పరిశీలించారు. ఈమేరకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక రజక సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. పర్యవేక్షణలో భాగంగా ధోబీ ఘాట్ రజక కులస్తులకు పనులను పలు అనుమానాలను కూడా డీఈ శ్రీదేవితో కలిసి నివృత్తి చేశారు. ఈ నేపథ్యంలో కమ్యూనిటీ హాల్‌కు సంబంధించి ప్రహరీ నిర్మాణం కూడా కావాలని,కట్టిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు, పూర్తిలో భాగంగా ఇంకేమన్న పనులకు కావాల్సిన నిధులు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, భాగయ్య, అశోక్, శీను, సురేందర్ నాయుడు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు దుర్గంధంతో, దోమల బెడదతో ఇబ్బందులకు గురవుతున్న స్థానికులు...



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ ధరణి నగర్‌లో మురుగు వరదలా పారుతుండటంతో, దోమల బెడద తో, అనారోగ్యానికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ధరణి నగర్ నుంచి జీఎస్ఆర్ నగర్ కాలని వెళ్ళే దారిలో రోడ్డుపై గత వారం రోజులుగా మురుగు వరదలా పారుతున్నప్పటికి, సంబంధిత జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతి నిధులు స్పందించడం లేదని, దీని వల్ల స్థానికులు, రోడ్డుపై వెళ్ళే పాద చారులు, వాహన దారులు మురుగు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అంతేకాక స్థానికులు దోమల బెడదతో, అనారోగ్యాలకు గురవుతూ.. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతు సమస్యలు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కావున సంబంధిత జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధి వెంటనే స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నవతెలంగాణ

ఎల్బీనగర్ -మహేశ్వరం

బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

ఏఐవైఎఫ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఏఐవైఎఫ్ వాల్ పోస్టర్‌ను ఏఐవైఎఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.మహమూద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా యువతకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ నెల 18,19,20వ తేదీల్లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విజేతలకు భగత్ సింగ్ మెమొంటోలు అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణలో దశరథ్ నాయక్, గోపాల్ నాయక్, మత్రు, హరి తదితరులు పాల్గొన్నారు.

నైతిక విజయం మాదే : కార్పొరేటర్ నీలా రవి నాయక్



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినా నైతికంగా విజయం మాదే అని 29వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవి నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న మేయర్ చేస్తున్న అరాచకాలను ఎదిరించేందుకు ఒక సాధారణ మహిళ వెంట 29మంది కార్పొరేటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిలిచారంటేనే నైతిక విజయం సాధించామని తెలిపారు. కొంతమంది కార్పొరేటర్లు నమ్మించి మోసం చేసారని మండిపడ్డారు. ప్రస్తుతానికి భౌతికంగా గెలవకపోయిన ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు సహకరించిన కార్పొరేటర్లకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మూసీ ప్రక్షాళన వెంటనే చేపట్టాలి



• సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి అబ్బాస్

నవతెలంగాణ - సంతోష్‌నగర్

మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి నష్టం చేకూర్చకుండా సరైన మాస్టర్ ప్లాన్ చేసి, ప్రక్షాలన కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎం.డి. అబ్బాస్ డిమాండ్ చేశారు. సంతోష్‌నగర్, ఐఎస్ సదన్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాలన చేపట్టి, పరిసరాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తున్నదని తెలిపారు.

మూసీ నది కాలుష్యం నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. హైదరాబాద్ నగర పరిసరాల్లోని పరిశ్రమల నుండి వెలువడే రసాయనాలు నాలాల ద్వారా చేరుతున్నాయని, దీంతో దోమల బెడద, దుర్గంధం తదితర సమస్యల వలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల నుండి ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మూసీకి ఇరువైపుల అక్రమ కట్టడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మూసీ శుద్ధతో వికారాబాద్ నుండి మిరియాలగూడ క్రిష్ణానది మధ్యనున్న దాదాపు 40గ్రామాలకు పైగా తాగు, సాగు నీటి సమస్య తీరుతుందని హర్షం వ్యక్తం చేశారు. పేదలకు ఎటువంటి నష్టం లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి, శుద్ధి కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. విఠల్, పి.నాగేశ్వర్, ఎల్.కోటయ్య, ఎం.మీన, అబ్దుల్ సత్తార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15,16న నగరానికి రాష్ట్రపతి రాక..



• పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి
• జిల్లా కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 15,16వ తేదీల్లో హైదరాబాద్‌లో పర్యటించనున్న నేపథ్యంలో వారి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి.. విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రపతి నిలయంలోని సమావేశ మందిరంలో పోలీస్, ఆర్అండ్‌బీ, ఫైర్, ఎనర్జీ, బీఎస్ఎన్ఎల్, ఐటీ, పీఆర్అండ్ఆర్‌డీ, కంటోన్మెంట్ అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ఈనెల 15 శుక్రవారం నాడు హైదరాబాద్ చేరుకొని కన్హశాంతి వనం, సికింద్రాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయం సందర్శిస్తారని తెలిపారు. 16 శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు రాష్ట్రపతి నిలయంలో ఉంటా రని, 12గంటలకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు లా అండ్ ఆర్డర్ పటిష్ట బందోబస్తు, ఆర్అండ్‌బీ అధికారులు బారికేటింగ్, రోడ్ల మరమ్మతులు, లైటింగ్ ఏర్పాట్లను చూడాలన్నారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఫైటర్స్‌ను, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులను, మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్మీ నిలయం సిబ్బంది పరిసరాలలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో, ఈఈ ఆర్అండ్‌బీ శ్రీనివాసరావు, డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ వెంకట్, ఏసీపీ వీవీఎస్ రామలింగరాజు, అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్ రావు, అటవి శాఖ అధికారి వి.జ్యోతి, ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





దుబ్బకుంటలో బోర్డు పాతిన మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లోని దుబ్బకుంటను కాపాడేందుకు రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు.



మంగళవారం కబ్జాకు గురైన కుంట ప్రాంతంలో మున్సిపల్ అధికారులు ప్రభుత్వ స్థలంగా గుర్తిస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే కబ్జాకు గురైన దుబ్బకుంటను అబ్దుల్లాపూర్‌మెట్ ఎమ్మార్వో రవీందర్ దత్తు పరిశీలించారు. ఉన్నతాధికారుల సలహా తీసుకొని దుబ్బకుంట కాపాడడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే నెంబర్ 631ను పూర్తిగా రీ సర్వే చేయిస్తామని అన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పున్న నిర్మల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న నిర్మల జన్మదిన వేడుకలను పారిశుద్ధ్య కార్మికుల మధ్యన మంగళవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి నిర్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్ రావు, తలాటి



రమేష్, నల్లంకి ధనరాజ్, జెల్లా జగన్నాథం, గడ్డం లక్ష్మీనారాయణ, కౌకుంట్ల రవితేజ, దుర్గాప్రసాద్, మహేందర్, సాయి, బండి గోపాలరావు, సంగం రమేష్ దోర్నాల చంద్రమౌళి, సందీప్, నాగేశ్వర్ రావ్, రేణుక, జయశ్రీ పాల్గొన్నారు.

సబితమ్మను కలసిన కార్పొరేటర్లు



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం కలిశారు. మీర్‌పేట్ మేయర్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోవడంతో శుభాకాంక్షలు తెలియజేశారు. సబితమ్మను కలిసిన వారిలో కార్పొరేటర్లు సిద్దాల పద్మ అంజయ్య, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, జేటవత్ శ్రీనివాస్ నాయక్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ సేవకుడిగా వస్తున్న : ఈటల



నవతెలంగాణ - హయత్ నగర్

నాయకుడిగా కాదు మీ సేవకుడిగా మల్కాజిగిరి ప్రజల ముందుకు వస్తున్నానని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి నేతృత్వంలో మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మన్సూరాబాద్ పెద్ద చెరువు నందు వాకర్స్‌ను, సహారా స్టేట్స్ కాలనీ సభ్యులను ఈటల రాజేందర్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా డబ్బుతోనే కేంద్ర ప్రభుత్వం నార్తన్ స్టేట్స్‌ను అభివృద్ధి చేసిందని హేళనగా గత ప్రభుత్వంలో కేసీఆర్ మాట్లాడారని అన్నారు. ప్రజలు కట్టిన పన్నులకు కాపలాదారులు మాత్రమేనని యజమానులు కారు అని తెలిపారు. వారసత్వ రాజకీయాలు లేకుండా ఈ దేశమే సర్వస్వం అని, 140 కోట్ల మంది ప్రజల క్షేమమే ధ్యేయమని బతికేటటువంటి వ్యక్తి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని గర్వంగా చెప్పుకుంటానని అన్నారు. అలాంటి వ్యక్తి సారథ్యంలో పనిచేయడం సంతృప్తినిస్తుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, తుంగతుర్తి బీజేపీ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేమన్ రెడ్డి, వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూతురు పెండ్లి కోసం
దాచుకున్న డబ్బులు చోరీ



నవతెలంగాణ - మీర్‌పేట్

కూతురు పెండ్లి కోసం దాచిపెట్టుకున్న డబ్బులు, బంగారం చోరీకి గుర య్యాయి. ఈ ఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధి హస్తినాపురంలోని మెయిన్ రోడ్డు పక్కన మంగళవారం తెల్లవారు జామున జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, జూరాల గ్రామానికి చెందిన గుండాల పద్మ-హనుమంతు దంపతులు. రెండేళ్ల కిం దట బతుకుదెరువుకు హైదరాబాద్‌కు వచ్చారు. నగరంలోని హస్తినాపూర్‌లో బిల్డర్ శ్రీనివాస్, మోహన్ దగ్గర వాచ్ మెన్‌గా



పనిచేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుం డగులు దాదాపు రూ.3లక్షలు, తులం బంగారం, మొబైల్ ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. వీరికి అశోక్, అఖిల అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీళ్లు డిగ్రీ చదువుతున్నారు. వారికి సంబంధించిన సర్టిఫికెట్స్ సైతం ఎత్తుకెళ్లారు. దీంతో బాధితురాలు పద్మ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కూతురు పెండ్లి కోసం కష్టపడి దాచుకున్న నగదు పోవడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. సీసీ టీవీ ఆధారంగా కేసును పరిశీలించి, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో
అమలవుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్లు



• జీఎస్ఐ అదనపు డైరెక్టర్ జనరల్, విభాగాధిపతి సీహెచ్. వెంకటేశ్వరరావు

నవతెలంగాణ -నాగోల్

భారత ప్రభుత్వం గైడ్లైన్స్ ప్రకారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో అన్ని క్యాడర్లలో సకాలంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్, విభాగాధిపతి సిహెచ్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల జీఎస్ఐలో జియోలాజికల్ సర్వే ఇండియన్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, సదరన్ రీజియన్ త్రైమాసిక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదార్ల మహేష్, రీజినల్ సెక్రటరీ మదిర సత్యనారాయణలు ఘనంగా సత్కరించారు. అనంతరం అదనపు డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ గైడ్ లైన్ ప్రకారం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో రిజర్వేషన్ రోస్టర్ యొక్క నేటి కార్యకలాపాలు, పదోన్నతి పొందే సమయంలో ఖచ్చితంగా పర్యవేక్షించబడి, అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల అంశంపై చర్చించామని, రిజర్వేషన్ నిబంధనల ఉల్లంఘన జరగదని అన్నారు. అలాగే లోయర్, అప్పర్ డివిజన్ క్లర్క్, మల్టీ టాస్కింగ్ ఫోర్స్ (ఎంటీఎస్) వంటి కొత్త రిక్రూట్‌మెంట్‌లతో అసిస్టెంట్ పోస్టుల భర్తీకి భారత ప్రభుత్వ మార్గదర్శకాలు, ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు వేగంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ ఏ) హర్మోహన్ మిశ్రా, డైరెక్టర్ (జియాలజీ) మరియు ఎల్ వో ఎన్ కాంబ్లే, అసిస్టెంట్ డైరెక్టర్ (పి అండ్‌ఏ) కె. రాజగోపాల్, అసోసియేషన్ సభ్యులు కబిరాజ్ సేఠి, బి.లింగ్యా, బి.శ్రీనివాసరావు, జె.రాజశేఖర్, కిషోర్ కుమార్, ఎం.చక్రేశ్వర్, ఎ.మేఘరాజ్, బి.కె.అమర్‌నాథ్, ఎ.శివశంకర్, బి.ఆనంద్ కుమార్, జి.మల్లేష్, ఎస్‌యు:కేరళ జాన్ పాన్‌రాజ్, ఎస్‌యు:తమిళనాడు మరియు పాదుచ్చేరి సి.కె.రాజా, కె.ముత్మిల్ సెల్వన్, మహిళా ప్రతినిధి బి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి చేయూత



• ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ- నాగోల్

పేదింటి అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూతనిచ్చి అండగా నిలిచిందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌కు చెందిన మంజుల వివాహం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఆమె బంధువులు శ్రీనివాస గుప్తను ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పందించిన శ్రీనివాస గుప్త వెంటనే ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లి కూతురు బంధువులు, సంతోష్ కుమార్ విశ్వ బ్రహ్మణ జనరల్ సెక్రటరీ ఎల్బీనగర్, ఐవీఎఫ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి కటకం శ్రీనివాస్, రాష్ట్ర యువజన కోశాధికారి నరేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, చింతల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనల వైపు అడుగులెయ్యాలి


శాంతి నికేతన్ పాఠశాల చైర్మెన్ రాధాకృష్ణ

నవతెలంగాణ- హయత్ నగర్

విద్యార్థులు శాస్త్రీయ ఆలోచలనతో పరిశోధనల వైపు అడుగులు వేయాలని శాంతి నికేతన్ పాఠశాల చైర్మన్ రాధాకృష్ణ అన్నారు. హయత్ నగర్‌లోని లెక్చరర్ కాలనీలో ఉన్న శాంతి నికేతన్ పాఠశాలలో మంగళవారం విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబీషన్స్‌తో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. అంతేకాదు విద్య, వైజ్ఞానిక, నైపుణ్యత, సృజనాత్మక ఆలోచనలు పెరుగుతాయని అన్నారు. దేశాభివృద్ధి సాంకేతిక వినియోగంతో పాటు నూతన ఆవిష్కరణలపై ఆధారపడి ఉంటుందని, ఎక్కడ ఆవిష్కరణలు చేస్తారో అక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. విద్యార్థులను ఉన్నత శిఖరాలవైపు నడిపించడంలో శాంతి నికేతన్ ముందంజలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ ఝాన్సీ రాధాకృష్ణ, సాహితీ, ఫణిశ్రీ, ప్రభంజని, ఉపేందర్ పాల్గొన్నారు.



అధ్యాపకులకు సత్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ, పీజీ పాఠ్య పుస్తకాలలో అధ్యాయాలు రాసిన అధ్యాపకులను మంగళవారం సత్కరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సుకన్య అధ్యక్షత వహించారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకులు డా.అనితా అబ్రహం, డా.బంగ్లా భారతి పి.జి.ఆర్.ఆర్. సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎం.ఏ. మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఇంగ్లీష్ టెక్స్ట్ బుక్‌లో చెరొక అధ్యాయం రాశారు. డిగ్రీ విద్యార్థుల టెక్స్ట్ బుక్ అయిన ఇన్స్పైరింగ్ ఇంగ్లీష్‌లో ఇద్దరు కలిసి ఒక అధ్యాయం రాసారు. తెలుగు అధ్యాపకులు డా.జె.భారతి పి.జి.ఆర్.ఆర్. సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎం.ఎ. తెలుగు మొదటి సెమిస్టర్ విద్యార్థులకు నిర్దేశమైన తెలుగు పుస్తకంలో ఒక అధ్యాయం రాసారు. డా.జె.చిన్నబాబు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంవారి ఇంటర్మీడియట్ భౌతిక శాస్త్ర పుస్తక రచయితలలో తానూ ఒకరుగా నిలిచారు. డా.ఆంజనేయులుతో పాటు ఎం.సంగీత, ఎస్.నాగమణి డిగ్రీ బి.బి.ఎ. విద్యార్థుల కోసం మేనేజీరియల్ అకౌంటింగ్, ఫైనాన్షియల్ సెక్యూరిటీ అనాల సిస్, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పుస్తకాలను రచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సుకన్య మాట్లాడుతూ అటానమస్ స్టేటస్ పొందుతున్న ఈ సందర్భంలో అధ్యాపకులు విద్యార్థుల కోసం చేసిన ఈ కృషి వారి వ్యక్తిగత ఔన్నత్యంతో పాటు, కళాశాల స్థాయిని కూడా పెంచుతుందని కొనియాడారు. స్టాఫ్ క్లబ్ సెక్రటరీ ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ అధ్యాపకులు చేసిన కృషి ఫలితంగా ఎందరో విద్యార్థులకు నేడు టెక్స్ట్ బుక్స్ రూపంలో తగినంత మెటీరియల్ సులభంగా లభిస్తుందని వారి కృషిని అభినందించారు. రచయితలు వారి రచనలో ఎదురైన అనుభవాలను తోటి అధ్యాపకులతో పంచుకున్నారు. స్టాఫ్ క్లబ్ సభ్యులు డా.కిశోర్ కుమార్ తో పాటు పలువురు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రచయితలను అభినందించారు.

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా శంభీపూర్

- ప్రకటించిన పార్టీ అధిష్టానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా శంభీపూర్ రాజు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం పార్టీ అధినేత కేసీఆర్ నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. శంభీపూర్ రాజు ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్నట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ సీటు ఆశించిన బంగపడ్డ శంభీపూర్ రాజుకు ఊరటనిస్తూ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు.

14 న పడమట సంధ్యారాగం
చిత్ర యూనిట్‌కు ఘన సత్కారం

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 14 న రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రముఖ మహిళా సంస్థ అభినందన నిర్వహణలో సెల్ వెల్ కార్పొరేషన్ బండారు సుబ్బారావు సౌజన్యంతోవివిధ తెలుగు చానల్స్ లోని టీ.వీ.సీరియల్స్ లో నటీ నటుల తో పాటు పడమట సంధ్యారాగం సీరియల్ యూనిట్ ను సత్కరించనున్నట్లు సంస్థ స్థాపకురాలు భవాని పత్రికా విలేకరులకు తెలిపారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర బి. సీ.కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణమోహన్ రావు పాల్గొనగా సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహిస్తారు. పారిశ్రామిక వేత్త లు బండారు సుబ్బారావు,ఆర్.వేంకటేశ్వర రావు సభలో పాల్గొంటారు కార్యక్రమానికి తొలుత ప్రముఖ గాయకుడు డీ. ఏ.మిత్ర వీ. ఎ లక్ష్మి ల సినీ సంగీత విభావరి, అభి నందన సంస్థ సభులచే నత్యాలు కోలాటం ప్రదర్శన వుంటుందని భవాని తెలిపారు.

కోర్టు తీర్పులకు ప్రాధాన్యత ఇవ్వని మీడియా



నవతెలంగాణ-కల్చరల్

టీ.వీ.చానల్స్ లేదా ప్రింట్ మీడియాలో మహిళల పై జరిగే దాడులు ఆకత్య సంఘటనలకు అధిక ప్రాధాన్యం ఇస్తాయని కానీ న్యాయ స్థానంలో తీర్పులు, శిక్షల గురించిన సమాచారాన్ని మాత్రం తగిన ప్రాముఖ్యత ఇవ్వటం లేదని న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి పీ.పద్మావతి అన్నారు. చిక్కడపల్లిలోని పోస్టల్ క్వార్టర్స్‌లో రాష్ట్ర అల్ పెన్షనర్స్ రిటైర్డ్ ఉద్యోగ సంఘం మహిళా విభాగం నిర్వహణ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పద్మావతి పాల్గొని మాట్లాడుతూ నేటి తరం యువతుల్లో మానసికమైన ధడత్వం కలిగించాలన్నారు. ఆకత్యాలకు పాల్పడే వారు బయటవారే కానక్కర్లేదని కుటుంబ సభ్యుల్లోనూ ఉంటారని అట్టి కేసులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. మహిళలకు మహిళలే తోడు గా నిలవాలని ఆత్మ రక్షణ ప్రతిఘటనకు చైతన్యం అవసరమని పేర్కొన్నారు.సమస్యలు తప్పని సరిగా ఉంటాయి.. వాటిని ఎదుర్కొనే సత్తా పరిష్కారం కోసం పోరాటం కొన సాగుతూ ఉండాలన్నారు. న్యాయ సేవా అధికార సంస్థ మహిళలకు ఉచితం గా కూడా కోర్టు సేవలు అందిస్తుందని తెలిపారు.

అధ్యక్షత వహించిన సంస్థ ఉపాధ్యక్షురాలు డాక్టర్ అరుణ మాట్లాడుతూ స్త్రీలు ఆర్థికంగా నిలదొక్కుకున్నా వివక్షత మాత్రం తగ్గలేదని అవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ పాలకులు స్త్రీల పట్ల చూపుతున్న వివక్షత ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. మహిళలు కోసం ఏర్పర్చిన చట్టాలు 25 వరకు ఉన్నా అమలు మాత్రం జరగటం లేదని న్యాయ వ్యవస్థ రాజకీయ వ్యవస్థలను నియంత్రించాలని కోరారు. ఉద్యమ నాయకురాలు కమల కుమారి మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్, కాశ్మీర్, గుజరాత్ , మణిపూర్ లో మహిళలు బాలికల పై జరిగిన ఆకత్యాలు ప్రస్తావిస్తూ అక్కడి పాలకులు కేంద్ర అండదండలతో పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత దుర్మార్గపు కేంద్ర ప్రభుత్వం మహిళలకు విలువ ఏమీ ఇస్తుందని ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ కుమార్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పేదలకు విద్య వైద్యం కోసం ఎంతో కృషి చేశారని ఆ లక్ష్యం తోనే విజ్ఞాన కేంద్రం ఆయన పేరిట ఏర్పాటు అయిందని తెలిపారు పేదలకు అందుబాటులో ఉండే లాగా జనరిక్ మందులు విక్రయం పలు ప్రాంతాలలో చేపట్టామన్నారు. ఎవరైనా ఆసక్తి ఉంటే వారికి సహకరిస్తామని తెలిపారు. అలాగే విద్య బోధన లో భాగంగా ట్యూషన్స్ చేపట్టామని బోధన పట్ల ఆసక్తి ఉన్నవారు వుంటే వారి ప్రాంతం లో ట్యూషన్స్ చెబితే ఆర్థికంగా సహకరిస్తామని తెలిపారు. వేదిక పై రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ రెడ్డి, కార్యదర్శి కష్ణ మూర్తి, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.


నత్యాలు, పాటలతో మహిళా దినోత్సవం సందడి



నవతెలంగాణ-కల్చరల్

బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై అంతర్జాతీయ మహిళా దినోత్సవం వైవిధ్య భరితంగా జరిగింది. పలువురు శాస్త్రీయ జానపద నత్యాలు పాటల తో సందడి చేశారు. ఈ సందర్భంగా గా జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వెంకటేశ్వరి అధ్యక్షత వహించగా అతిథులు గా ఆంధ్ర నాట్య గురువు సుభ రాజేశ్వరి,(మువ్వ) సమాజిక కార్యకర్త వీరభోగ వసంత రాయలు పాల్గొని సంస్థ నిర్వాహకుడు విక్కీ మాస్టర్ కళా రంగానికి చేస్తున్న కృషి అభినందించారు. విక్కీ మాస్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నుంచే కాకుండా అమెరికా నుంచి కళాకారులు నాట్య ప్రదర్శనలో పాల్గొన్నారని తెలిపారు. పాల్గొన్న కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు.

దుండిగల్ టీపీవోగా బి.సంజున



దుండిగల్ మున్సిపాలిటీ టీపీవోగా బి. సంజునా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో టీపీఎస్ గా పదవి బాధ్యతలు నిర్వహించిన ఆమె ఇకపై దుండిగల్ మున్సిపాలిటీ టీపీవోగా బాధ్యతలు నిర్వహించనున్నారు. గతంలో దుండిగల్ మున్సిపాలిటీలో టీపీవోగా విధులు నిర్వహించిన సాయిబాబా అదనపు బాధ్యతలతో కుత్బుల్లాపూర్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్నారు.

-నవతెలంగాణ-దుండిగల్

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT: KUKATPALLY.
O.S.NO. 762 OF 2021

Between:
B.C. Janardhan Reddy ...PETITIONER/PLAINTIFF.
Vs.
Krishna Reddy and others ..RESPONDENTS/DEFENDANTS

To
K. Jyothi W/o late Krishna Reddy, aged about 46 years, Occ: House-wife, R/o H.No.12-4-839, Gulabsingh Bowli, Petla Burj, Hyderabad. (Defendant No.6)

Please take notice that the above named Plaintiff has filed the suit bearing OS No.762 of 2021 against you for Specific Performance of suit Agreement of Sale dated 08.02.2003 and for Perpetual Injunction in respect of plaint schedule described suit land in an extent Ac.3.31 guntas in Sy.No.80 of Hafeezpet Village, Serilingampally Mandal, R.R. District. The above suit is posted to 27.03.2024 for your appearance.

Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court at 10-30 A.M on 27.03.2024. Otherwise, the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
P. RAM REDDY
Advocate,
Counsel for the Plaintiff Plot No.5, Road No. 10-C. MLA's & MP's Colony, Jubilee Hills, Hyderabad

---

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri.Varikuppala Swamy, S/o. Roshaiah, aged about 46 years, Occupation: Business, R/o. H.No.20-197/196/1303, New Gabbialala Peta, Balaji Nagar, Shamirpet Mandal, Jawahar nagar, Ranga Reddy District,** has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property **SCHEDULE OF PROPERTY:-** All that the Open Land bearing Sy.No.734C2, admeasuring an area of 605 square yards or its equivalent to 505.78 square meters, Situated at Thummalagudem Village and Grampanchayath, Ramannapet Mandal and SRO, Yadadri-Bhongir District and bounded by:-**North:** Place of Gardasu Pradeep Kumar, **South** Place of Gardasu Pradeep Kumar, **East:** Others Place, **West:** 12" Feet Road, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned **within seven days** from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.BNAGAR
E.P.NO.25 OF 2010

Between:
G.Krishna ....Petitioner/Decree Holder/Plaintiff No.1
AND
Varikuti Madangopal Swamy ....Respondents/J.D.R/Defendants

To,
1.Varikuti Madangopal Swamy S/o. Late.V.V.L.Narsimha Rao, A/a: Major,
2.Varijkuti Srinivasa Venkatesai, S/o.Late.V.V.Narsimha Rao, Age: Major,
3.Mr.V.Swarajya Lakshmi, W/o. Late.V.Sudarshanam, A/a: Major
4.Varikuti Sathya Murthy, S/o. Sudarshanam, Age: Major,
5.Mr.V.Narayan Rao, S/o.Late Rama Rao A/a:64 yrs, (All are R/o. E-II, IDA, patancheru, Medak District New District Sanga Reddy)
6.Mr.K.Chennakesava Rao, S/o. Late K.P.Naidu A/a:45 yrs, Flat No. 601, Sai Kesava Towers, Near NAC Second Gate, Kondapoor, R.R.District.
7.K.Saratchandra, S/o.Nagabhushanam, A/a:37 yrs, R/o.Flat No. 106, Sai Surabhai Awaas Apartments, Madhuranagar, Vengal Rao Nagar, Hyderabad
...Respondents/J.D.R/Defendants

NOTICE

Please take notice summons that the petitioner/Decree Holder/ Plaintiff No.1 filed the above E.P. against the Respondent/J.D.R/Defendants for execution of the E.P. the Respondents/J.D.R/Defendants are hereby informed that above E.P.No.25 of 2010 posted **on 08-04-2024, at 10.30 A.M.** for your appearance counter and written statement if any before the **PRL, SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT. L.B.NAGAR,** inspite of this clear notice, if you failed to appear before this Hon'ble Court the matter will be decided in you absence. Hence this notice.

//By Order of Court//
SANTHOSH MANNE
Advocate
Office.H.No.2-4-125/M/27 Sri.Sri Nagar, Mallikarjuna Nagar, Uppal, Medchal Malkajgiri District.
Ph.No.9959991048 & 6281584536.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A. 162/2023 E.P. 20/2008 in O.S. 311/2005

Between:
M/s. RAN Financial Services . . . Petitioner / DHr
And:
K.Praveen Kumar . . . Respondent / JDR

NOTICE

Respondent / JDR:
Kanta Praveen Kumar
S/o. Late Sundaram, Flat No.1
D.No. 1-2-215/E, Beside Siva Palace,
Gangamahal, Domalguda,
Hyderabad - 29.

పై నెంబరు E.A. 162/23ను FDR Rs. 2,50,000/- ను Encash నిమిత్తం దాఖలు చెయ్యగా సదరు E.A నందు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం తే:27-3-2024దీకి వాయిదా అయివున్నది. కావున **తే: 27-3-2024దీన ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు E.A ను మీ పరోక్షమందు తీర్మాణించదమగును.

(By Court Order)
L.SATYANARAYAN
Advocate,
Ramachandra Residence,
D.No. 10-4-20, Ramnagar,
Visakhapatnam. Visakhapatnam.
Dt. 12-03-2024

IN THE COURT OF HON'BLE ADDL. III ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No. 680 OF 2023

Between:
Rudhraraju Gayathri Devi and others ....Plaintiffs
And
1.G.Veeresh
2. All concerned .....Defendants

To,
All concerned.

Please take notice that the above named Plaintiffs herein filed the above said suit for declaration to declare them as a legal heirs of late R.Suryanarayana Raju S/o.Venkat Raju who died on 17.10.2016 to claim House premises bearing Municipal No.1-120/5, in plot No.68/B, em a land of 100 Sq.yards or 83.6 Sq.Meteres, in survey No.95/part, situated at Kompalli village, Quthbullapur Mandal, Rangareddy District (presently Dundigal-Gandimaisammma Mandal, Medchal-Malkajgiri District) as such the person or persons who are interested in the above said matter they may approach the above said Hon'ble court on 26.03.2024 at 10.30 A.M either in person or through advocate failing which the matter will be heard and disposed off as per law.

(By order of the court)
M/s.J.Rama Krishna
A. Hussain, Paramjith Singh, Pinki Jha, M.Nagasahith
Advocates
H.No.48-19, Rami Reddy Nagar, Quthbullapur Municipal circle and Mandal, GHMC, Medchal District.
Ph: 9440168144

SUMMONS
IN THE COURT OF THE VII ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.No.135 of 2024

Between:
Smt.Jella Pushpalatha & Others ...Plaintiffs
AND
The Tahsildar Abdullapurmet & Others ...Defendants

To: All Concerned

Take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs and successors of Late Jella Sudershan who died intestate **on 05-11-2020** and also his estate mentioned as Suit Schedule of Property. The above said case stands posted **to 20-03-2024 at 10.30 a.m.** before the above said Hon'ble Court calling for objections if any from the general public and for their appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

SCHEDULE OF PROPERTY

All that Piece and Parcel of the 1/5th share House bearing No.7-100 (New No.5-75/1), admeasuring 1000 Sq.Yards or 836.4 Sq. Meters, in Survey Nos.606 and 607, situated at Pedda Amberpet Kalan Village, under Pedda Amberpet Grampanchayat, Abdullapurmet (Hayathnagar) Revenue Mandal, Rangareddy District and bounded by: **North:** P.W.D. Road to Pedda Amberpet (Adjacent to N.H.No.9)
South: Part of land in Survey No.606 and 607
East: Part of Owner's Land
West: Part of Sy. Nos.606 and 607 (Part of Owner's Land)

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
M/s.S.SHEKHAR REDDY,
Advocates
D.No.3-9-419/1, Saraswathinaga Colony, Mansoorabad, Hyd-74.
Cell:.7989026886 & 9848092440.
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUKATPALLY
O.S.NO.86 OF 2024

Between:
1)Smt.Medithi Premakumari, W/o. Late.Medithi Jeevanandam,
2)Sri.Medithi Anil Kumar, S/o.Late. Medithi Jeevanandam, ...Plaintiffs
AND
The Tahasildar, Kukatpally Revenue Mandal, Medchal-Malkajgiri District And another ...Defendants

To All concerned ...Defendant No.2

NOTICE

That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased **LATE.MEDITHI JEEVANANDAM,** who died intestate **on 23.10.2016,** due to ill-heath by leaving behind the plaintiffs as her legal heirs against you and another and the above suit is pending before the Hon'ble III Addl.Junior Civil Judge cum XIV Addl.Metropolitan Magistrate, Medchal-Malkajgiir District At: Kukatpally and the above suit is posted **on 20.03.2024** for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court **on 20.03.2024 at 10.30.A.M.** either in person or through an advocate, falling which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEDULE A PROPERTY

All that House bearing No.466/LIG (MCK H.No.26-466) admeasuring 112.77.Sq.Yards., having plinth area of 475.Sq.Feet, situated at KPHB Colony, Kukatpally Mandal, Medchal-Malkajgiri District, Telangana State and bounded by:
NORTH :H.No. 482/LIG
SOUTH :20' wide Road
EAST: H.No.467/LIG
WEST: 30'wide Road

M/s.M.DEVENDER REDDY
Advocate
Flat No.306, Ragavendra Heavens, Road No.1, Telephone Colony, Kothapet, Hyderabad-500 035, Cell No. 9440036699,

---

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 147 OF 2024.

Between:
Podila Swaroopa & others ...Plaintiffs
And
The Tahsildar Abdullapurmet Mandal &another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Podila Venkata Rama Narsaiah s/o Late Podila Gopaiah and Consequently to declare them as the absolute owners and possessors of the suit schedule properties being the legal heirs of deceased **Podila Venkata Rama Narsaiah S/o.Late Podila Gopaiah.** The above suit is posted **to 27-03-2024**. You are hereby summoned to appear before the Hon'ble Court **on 27-03-2024, at about 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE 'A' PROPERTY

All that piece and Parcel of Land bearing Plot No.227, admeasuring 200 sq.yards or 167.23 sq. meters, in Sy.Nos.573, 574, 575 and 576, situated at Pedda Amberpet village, Abdullapurmet (Previously Hayathnagar) Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:
NORTH : 25' wide Road
SOUTH : Plot No.236
EAST : Plot No.226
WEST : Plot No.228

SCHEDULE 'B' PROPERTY

All that piece and Parcel of land bearing Plot No.29, in Sy.No.59, admeasuring 200.sq.yards or 167.23.sq.meters, situated at Munuganoor village, Abdullapurmet (Previously Hayathnagar) Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:
NORTH : 25' wide Road
SOUTH : Plot No.21
EAST : Plot No.30
WEST : Plot No.28

SCHEDULE 'C' PROPERTY

All that Premises bearing Flat No.402 A, in 4 th Floor, Block No.1, with Plinth area of 490 Sft including common areas of residential Complex names as PRAJAY NIVAS along with undivided share of Land admeasuring 7.84.sq.yards or equivalent to 6.55.sq. meters out of Ac.5-00 guntas in Sy.Nos.111 Part, 112, 113/1, 113/2, 114 and 124 (Part), situated at Kothapet village, Mohan Nagar, L.B.Nagar Municipality, Uppal Revenue Mandal, Medchal-Malkajgiri (Previously Ranga Reddy) District, Telangana State and bounded by:

Boundaries for Entire Land:
NORTH : Neighbours Land
SOUTH : Neighbours Land
EAST : Road
WEST : Neighbours Land

Boundaries for Flat:
NORTH : Flat No.403 A/XI
SOUTH : Flat No.401/XI
EAST : Corridor and open to sky
WEST : Open to Sky

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate &Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL COURT JUDGE SANGAREDDY DIST. AT: SANGAREDDY,
H.M.O. P. No. 155 OF 2023

Between:
Kayala Leela Balaji Suresh Kumar ....Petitioner/Husband
AND
K.Roja Rani ....Respondent/Wife

To,
K.Roja Rani W/o.K.Leela Balaji Suresh Kumar, D/o. Katuri Shiva Ram Prasad, Aged 35 yrs, Occ. Not Know, R/o. Qtr. No. 2062/A, Type-III, BHEL Township, R.C. Puram, Hyderabad ....(Respondent/Wife)

Whereas the Petitioner/Husband has filed the above case under Section 13(1) (1-b) of Hindu Marriage Act 1955 under desertion for decree of divorce against you i.e. Respondent/Wife vide. H.M. O.P. No.155 of 2023 and you are hereby summoned to appear in this court, in person or by a pleader on 23-04-2024 at 10-30.A.M., andanswer the same or otherwise, the matter will be decided as ex-parte.

//BY ORDER OF THE COURT//
M.Niranjan
Advocate
Sangareddy District

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో..
I.A NO. 1080/2023
IN
O.S. NO. 240/2023.

బిట్వీన్:
తమ్మిశెట్టి సుమలత.. ..వాది
V/S
1) తమ్మిశెట్టి అంకారావు
2) తమ్మిశెట్టి కోటేశ్వరరావు.. .....ప్రతివాదులు.

To,
తమ్మిశెట్టి అంకారావు S/o అంకమ్మ, హిందూ, 42 సం॥ లు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, R/o ప్లాట్ నెం. 25,KSR NRI ఆనంద నగర్ కాలనీ, బీరంగూడ, కృష్ణారెడ్డిపేట, సంగారెడ్డి జిల్లా.

పై నెంబరు దావాలోని షెడ్యూలు ఆస్తిపై తనకు ఉన్న హక్కును డిక్లేర్ చేసి తదనంతర ఇంజెక్షన్ ఇవ్వమని ఇందలి వాది ప్రతివాదులపై దావా వేసి అందులో ఇంటరీయమ్ ఇంజక్షన్ ఇప్పించవలసి నదిగా IA.No 1080/2023 పిటీషను వేసి సదరు దావా నోటీసులు, I.A నోటీసులు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్ని పర్యాయములు నోటిసులు పంపించినను మీరు దావా మరియు IA నోటీసులు తీసుకోనందువలన ఈ పేపరు నోటిస్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరుపై కోర్టువారి ఎదుట ది.11-04-2024 న ఉదయం 10.30 గంటలకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా తేది.11-04-2024
ఇట్లు.
జి.వి. సుబ్బారావు, కె.సాంబశివరావు,
వాది తరపు న్యాయవాదులు,నరసరావుపేట,
పల్నాడు జిల్లా.
Cell: **9849361434**

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM- III ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT : MALKAJGIRI
O.S No. 208 OF 2024

BETWEEN:
Sri. Md Ghouse & anr ...Plaintiffs
AND
The Tahsildar,Medchal, Malkajgiri Dist- 500056 & ors ...Defendant/s

To,
All Concerned

The Plainitiffs herein have filed the above suit seeking declaration of Plaintiffs (1) Md Ghouse, S/o. Md Khaja, Age: 36 Years, Occ: Pvt Emp, R/o. H.No. 30-662/5/1, Plot No. 274, Chandragiri Colony East, Near Nalanda High School, Neredmat, Malkajgiri, Ramakrishna Puram, Hyderabad- 500056, (2) Smt. Farheen Sultana, W/o. Badugu Prasanna Kumar, D/o. Late. Md Khaja, Age:36 Years, Occ: Housewife, R/o. Plot No. 101, R K Housing Colony, Near Pathanjali Show Room, Malkajgiri, Secunderabad-500062., are the only legal heirs of their deceased father late Sri. Mohd Khaja and the said Hon'ble Court has directed the plaintiffs to issue publication, in "NAVA TELANGANA NEWS PAPER"informing the same to public at large in connection with the said declaration. Any person having any kind of objections or interest in any manner with the said declration may appear before the Hon'ble III ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- III ADDL. METROPOLITAN MAGISTRATE COURT MEDCHAL-MALKAJGIRI.DISTRICT AT: MALKAJGIRI in person or through legal counsel on 02-04-2024 at 10:30 A.M

// By order of the Honorable Court//
G.D Charan
Advocate
#F.No. 202, Sri Venkata Ramana Appt, Thakur Mansion lane, Adj. CMR Jewellry,Somajiguda, Hyderabad – 500082, T.S

PUBLIC NOTICE

The general public are hereby informed that Sri. N. Aravind Reddy S/o N. Subhash Reddy, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Release Deed Doct. No. 1773/2024, dated 29-02-2024, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Sri. N. Aravind Reddy S/o N. Subhash Reddy, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the 4th share in the House property bearing Municipal No. 16-1-389 vide PTIN 1041624069, consisting of Ground, First and Second Floors, admeasuring an area of 120.00Sq. Yds equivalent to 100.33Sq.Mtrs, situated at Saidabad, Hyderabad, Telangana State and Bounded as follows:
NORTH Neighbor's House
SOUTH Road 15'Wide
EAST House No. 16-1-388
WEST House No. 16-1-390

NOMOS VIETAS
For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.NO.5989 OF 2023

BETWEEN:
M/s. South Indian Bank Ltd. .....Plaintiff
AND
Mr. SYED SHOHAB ....Defendant

To,
Mr. SYED SHOHAB S/o Syed Azhar aged 30 years,Occ; Self Employed, R/o, 11-1-56/A D B R Cloth Store,Seethaphalmandi, Secunderabad,Hyderabad, Telangana - 500061

Whereas the above-named Plaintiff has filed the above suit for Recovery of Rs.3,08,440.02/- against you and you are hereby directed to appear either in person or through an advocate duly instructed on 01-04-2024 before the above court at 10.30 A.M in the forenoon to show cause against the above suit, failing which the said suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
M.SUNIL KUMAR
Advocate
Off :#52,52,SMR SAR TAJ PLAZA,Jupiter Colony Sikh Road, Secunderabad-500009
Mobile:9246504190
email:sunilkumar68@yahoo.co.in

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Basupally Janardan Reddy S/o Late B. Shanker Reddy,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Sale Deeds Doct. No's. 86668/2023, dated 12-06-2023: 8699/2023, dated 12-06-2023: 8670/2023, dated 12-06-2023, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to that Sri. Basupally Janardan Reddy S/o Late B. Shanker Reddy, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY
SCHEDULE-I

All that the part and parcel of the Farm land bearing Plot No.45, total admeasuring an area 500.0Sq. Yds equivalent to 418.0Sq.Mtrs, in Sy.No. 196/part, Nature-2 (Happy Estate), aituated at Ravalkole Village and Grampanchayat, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State and Bounded as follows:NORTH:Plot No. 46
SOUTH :Plot No. 44, EAST:Plot No.66
WEST : Internal Road

SCHEDULE-II

All that the part and parcel of the Farm land bearing Plot No.47, total admeasuring an area 500.0Sq. Yds equivalent to 418.0Sq.Mtrs, in Sy.No. 196/part, Nature-2 (Happy Estate), aituated at Ravalkole Village and Grampanchayat, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State and Bounded as follows:NORTH : Internal Road
SOUTH:Plot No. 46, EAST: Plot No.64
WEST:Internal Road

SCHEDULE-III

All that the part and parcel of the Farm land bearing Plot No.46, total admeasuring an area 500.0Sq. Yds equivalent to 418.0Sq.Mtrs, in Sy.No. 196/part, Nature-2 (Happy Estate), aituated at Ravalkole Village and Grampanchayat, Medchal Mandal, Medchal-Malkajgiri District,Telangana State and Bounded as follows:NORTH:Plot No. 47
SOUTH:Plot No. 45, EAST:Plot No.65
WEST:Internal Road

For Nomos Vistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency. Basheerbagh, Hyderabad 29

IN THE COURT OF THE HON'BLE I JUNIOR COURT: R.R.DISTRICT CIVIL JUDGE cum XIV A.M.M AT: HAYATH NAGAR
O.S.No.698 of 2022

Between:-
Bobbidi Ravindra & another ...Plaintiffs
AND
1.The Tahsildar, Hayathnagar Mandal, Ranga Reddy District, at Hayathnagar,
2. All Concerned ....Respondents

To
All Concerned,

Please take notice that the above named Plaintiffs filed the above O.S.to declare the plaintiffs as absolute owners and possessors of suit schedule property i.e. Plot No.38, in Survey No.19/AA, admeasuring 206 square yards or 172.23 square meters, situated at Piglipur Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, bounded by **North:** Plot No.39, **South:** Plot No.37, **East** Plot No.45 and Neighbour Land, **West:** 33' wide road, as well as to declare the Plaintiffs herein as Legal Heirs of late Bobbidi Vijaya Padma, who died **on 25-05-2021** and the matter is posted **to 26-03-2024** for appearance, as such if any person/s is/are having any objections, they may appear before this Court **on 26-03-2024 at 10-30 A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.

//By order of the Court//
B.VENKATA SRINIVASULU
Advocate
H.No. 14-82, Ground Floor, P&T Colony X Road, Dilsukhnagar, Hyderabad. Cell: 9948903344.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE :RANGA REEDDY DITRICT: AT L.B.NAGAR
I.A.NO. 699 OF 2022
IN
O.S.NO. 1611 OF 2022

Between:
Pushpa Sirwani Dinesh M.Sirwani Rep by their GPA Holder.D.Narsimha Reddy .....Petitioners/Plaintiffs
AND
Gajjela Hymavathi And Others ...Respondents/Defendants

NOTICE

TO,
7. Fatima Binte Hyder, W/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 88 Years, Occ: Senior Citizen, 8. Omer Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 50 Years, Occ: Business
9 Osman Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 48 Years, Occ: Business
10. Noman Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 46 Years, Occ: Business
11. Hyder Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 44 Years, Occ: Business
12. Ibrahim Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasm, Aged about 42 Years, Occ: Business
(Defendant Nos.7 to 12 all are R/oH.No.11-125, Premavathipet Village, L.B.Nagar, R. R.District)
14. P.Jayasree Reddy, W/o P.Madhusudhan Reddy, Aged about 56 Years, Occ: House Wife,
15. P.Dheeraj Ranga Reddy, S/o P.Mahasudhan Reddy, Aged about 33 Years, Occ: Student
16. P.Nishant Ranga Reddy, S/o P.Madhsudhan Reddy, Aged about 30 Years, Occ: Student All Are R/o Kamalanagar, Dilsukhnagar. 22. Syed.Ishaq Iqbal, S/o Late Syed.Yaseen Akthar, Aged about 64 Years, Occ: Business, R/o 16-4-532, Chanchalguda, Hyderabad. 23.Syed Abdul Syed Naseen Akthar, S/o Late Syed.Yaseen Akthar Aged about 60 Years, Occ: Business, R/o H.No:16-4-532, Chanchalguda, Hyderabad. 27. The District Registrar. Red Hills, Near nilourfer Hospital, Lakidka pull, Hyd, Telang ana, 500004
.... Respondents/Defendants

Please take notice that, the above said suit filed against you others for Declaration, Recovery of possession, cancellation of Document and their subsequent Doc, Not binding on the plaintiffs &declare them as null & void and consequential injunction, in respect of survey no. 375 admeasuring Ac. 15.37 gts , situated at Rajendra nagar Mandal, Ranga Reddy District before the Hon'ble IV Addl. District judge court in I.A No. 699 of 2022 in O.S.No.1611 of 2022. The said suit is coming for your appearance on 25-04-2024. Hence you are hereby informed to appear before the above said court on 25-04-2024 at 10.30 A.M., in person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.

SCHEDULE OF PROPERTY

All that the agriculture land admeasuring Ac.15.37 gts in Survey No. 375 situated at Premavathipet village and Rajendranagar Mandal, Ranga Reddy District, bounded by:
North : Part of Sy.No.374
South : Road & Government Land
East : Government Land
West : Sy.No 376

(By order of the Court)
M/s. RAPOLU BHASKAR,
Advocate
H.No.16-2-740/7 & 7/1, Road No.1, Kalyan Nagar, Gaddiannaram, Dilsukhnagar, Hyd-60. Ph: 8985160363

CITATION IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT : CHINCHOLI
O.S No. 127/2022
Ameer bee & Others VERSUS Khajabee & Others

To.
D2]Hasina Begum W/o Mohammed Saleem age: 46 years, occupation: Agriculture R/o Toli Chowki, Akbar pura Golkonda Hyderabad. Tq. & Dist. Hyderabad.
D3] Mohammed Nayum S/o Khasim Sab age: 52 years, occupation: Agriculture R/o NTR Nagar Serilingampalli K.V Rangareddy Tq. & Dist. Rangareddy.
D4] Mohammed Khayum S/o Khasim Sab age: 60 years, occupation: Agriculture R/o Toli Chowki, Akbar pura Golkonda Hyderabad. Tq. & Dist. Hyderabad.
D5] Mohammed Akram S/o Khasim Sab age: 41 years, occupation: Agriculture R/o Toli Chowki, Akbar pura Golkonda Hyderabad. Tq. & Dist. Hyderabad.

Whereas the above-named plaintiff has instituted against the defendant for Partition and Separate possession summons/notices and RPAD were issued returned of Deft No. 2 to 5 un served as you are intentionally avoiding to receive the same. Hence you are hereby directed to appear in this court in person or by pleader duly instructed to answer all materials questions, relating to the case or accompanied by some person able to answer in the above matter on 10-04-2024 at 11.00 AM failing which the matter will be determined according to law.

Take notice that in default of your appearance on the day mentioned above the case will heard and decided in your absence.

Given under my hand and the seal of this court the 11th day of March, 2024.

Through
Shankar P. Rathos Advocate, Chincholi
By order of the court
Chief Minister officer
Senionr Civil Judge at Chincholi -585307

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE :RANGA REEDDY DITRICT: AT L.B.NAGAR
O.S.No. 1611 OF 2022

Between:
Pushpa Sirwani Dinesh M.Sirwani Rep by their GPA Holder.D.Narsimha Reddy ..... Plaintiffs
AND
Gajjela Hymavathi And Others ... Defendants

NOTICE

TO,
7. Fatima Binte Hyder, W/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 88 Years, Occ: Senior Citizen, 8. Omer Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 50 Years, Occ: Business
9 Osman Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 48 Years, Occ: Business
10. Noman Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 46 Years, Occ: Business
11. Hyder Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasim, Aged about 44 Years, Occ: Business
12. Ibrahim Bin Ahmed, S/o Late Ahmed Bin Abdul Bagasm, Aged about 42 Years, Occ: Business
(Defendant Nos.7 to 12 all are R/oH.No.11-125, Premavathipet Village, L.B.Nagar, R. R.District)
14. P.Jayasree Reddy, W/o P.Madhusudhan Reddy, Aged about 56 Years, Occ: House Wife,
15. P.Dheeraj Ranga Reddy, S/o P.Mahasudhan Reddy, Aged about 33 Years, Occ: Student
16. P.Nishant Ranga Reddy, S/o P.Madhsudhan Reddy, Aged about 30 Years, Occ: Student
All Are R/o Kamalanagar, Dilsukhnagar. 22. Syed.Ishaq Iqbal, S/o Late Syed.Yaseen Akthar, Aged about 64 Years, Occ: Business, R/o 16-4-532, Chanchalguda, Hyd. 23.Syed Abdul Syed Naseen Akthar, S/o Late Syed.Yaseen Akthar Aged about 60 Years, Occ: Business, R/o H.No:16-4-532, Chanchalguda, Hyderabad. 27. The District Registrar. Red Hills, Near nilourfer Hospital, Lakidka pull, Hyd, Telangana, 500004
.... Respondents/Defendants

Please take notice that, the above said suit filed against you others for Declaration, Recovery of possession, cancellation of Document and their subsequent Doc, Not binding on the plaintiffs & declare them as null & void and consequential injunction, in respect of survey no. 375 admeasuring Ac. 15.37 gts, situated at Rajendranagar Mandal, Ranga Reddy District before the Hon'ble IV Addl. District judge court in O.S.No.1611 of 2022. The said suit is coming for your appearance on 25-04-2024. Hence you are hereby informed to appear before the above said court on 25-04-2024 at 10.30 A.M., in person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.

SCHEDULE OF PROPERTY

All that the agriculture land admeasuring Ac.15.37 gts in Survey No. 375 situated at Premavathipet village and Rajendranagar Mandal, Ranga Reddy District, bounded by:
North : Part of Sy.No.374
South : Road & Government Land
East : Government Land
West : Sy.No 376

(By order of the Court)
M/s. RAPOLU BHASKAR,
Advocate
H.No.16-2-740/7 & 7/1, Road No.1, Kalyan Nagar, Gaddiannaram, Dilsukhnagar, Hyd-60. Ph: 8985160363



హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మల్లు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరై బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , రవాణా శాఖ కమిషనర్ శ్రీ జ్యోతి బుద్ధా ప్రకాష్, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ గారు, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి, ఇతర టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

భారత ఎలక్ట్రోల్ బాండ్ల అవినీతిని బహిర్గతం చేయాలి



- సీపీఐ(ఎం) బాచుపల్లి నాయకులు చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ బ్యాంకులన్నీ ప్రధాన మంత్రి మోడీ బ్యాంక్‌లు కావని , ప్రభుత్వ ఎస్‌బీఐ బ్యాంకు కు. చెందిన భారత ఎలక్ట్రోల్ బాండ్లు మోడీ ప్రభుత్వ పెద్దల అవినీతి బాగోతం వివరాలను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బహిర్గతం చేయాలని సీపీఐ(ఎం) బాచుపల్లి మండల నాయకులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఎలక్ట్రోరల్ బాండ్లు వివరాలను బహిరంగ పర్చాలని. లేనిపక్షంలో ఎస్‌బీఐ బ్యాంకు చైర్మెన్ ను అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరించిన ఎస్బిఐ బాండ్ల కొనుగోలు విషయంలో గోప్యత పాటించడం వెనక దేశ ప్రజానీకానికి అనేక అనుమానాలు ఉన్నాయని దాని ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు చెప్పినా కూడా ఎస్బిఐ చైర్మన్ చెప్పకుండా ఎందుకు గోప్యం వహిస్తున్నారని వెంటనే సుప్రీంకోర్టుకు తెలియపరచాలన్నారు. ఈ బాండ్లలో పెద్ద అవినీతి బాగోతం దాగి ఉందని బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు భయపడు తుందని నాయకులు తెలియజేశారు .ఈ ఎన్నికల బాండ్లను మార్చి ఆరో తారీఖు లోపల తెలియపరచాలని సుప్రీంకోర్టు చెప్పినా పట్టించు కోవడంలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒత్తిడి కారణంగా116 రోజులు గడువు కోరిందని తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల వరకు ఈ గోప్యత దాచి పెటాలని ప్రభుత్వం చూస్తున్నదని దానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడా లని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మండల నాయ కులు ఎం.చంద్రశేఖర్ , స్థానిక నాయ కులు కృష్ణ ధర్మా ,మాణిక్యం యాదగిరి ,ప్రవీ ణ్ ,తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి



- అమెరికా కన్సల్టెంట్ జనరల్ హైదరాబాద్ జెన్నీఫర్ లార్సన్
- ఎలీఫ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-దుండిగల్

మహిళలు అన్ని రంగాలలో మహిళ సాధికారత దిశగా ఎదగాలని పురుషులతో సమానంగా రాణిస్తూ ప్రగతి పథంలో ముందుకు రావాలని అమెరికా కన్సల్టెంట్ జనరల్ హైదరాబాద్ జెన్నీఫర్ లార్సన్ తెలిపారు. కుతుబుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్ పరిధిలోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రెప్రినేటర్స్ ఆఫ్ ఇండియా(ఎలీఫ్) లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు పెట్టుబడి పెట్టండి పారిశ్రామికవేత్తలుగా ఎదగండి పిలుపుతో అనే పిలుపుతో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమెరికా కన్సల్టెంట్ జనరల్ హైదరాబాద్ జెన్నీఫర్ లార్సన్, మరో ముఖ్య అతిథి ఓబిసి ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ రఘురాం, డైరెక్టర్ ఆఫ్ ది ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ డాక్టర్ సి.తార సత్యవతి, ప్రెసిడెంట్ ఆఫ్ ఎలీఫ్, సీఈఓ ఆఫ్ ఏబిసి ఎలీఫ్ వీహబ్. కన్నెగంటి రమాదేవి ముఖ్య అతిథులతో కలిసి మొదట జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శుభాకాంక్షలు తెలుపుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎలీప్ ప్రెసిడెంట్ రమాదేవి కన్నెగంటి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అనేకమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన ఘనత ఎలీఫ్ కు దక్కిందని, రాష్ట్రం లోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలలో ఇతర దేశాలలో సైతం మన మహిళ పారిశ్రామికవేత్తలు గా రాణిస్తున్నారని , భవిష్యత్తులో మహిళలు ఎలీఫ్ ఆధ్వర్యంలో మరెన్నో స్కిల్ డెవలప్మెంట్, శిక్షణ తరగతులతో వివిధ రంగాలలో మహిళ పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ఎలీప్ ఎల్లవేళలా కృషి చేస్తుందని మహిళల నేతృత్వంలో స్టార్టప్ లకు మద్దతు ఇవ్వడంతో గ్రాంట్‌ల పంపిణీ ప్రోత్సహించడంలో కీలకంగా ఎలీఫ్ గుర్తింపు పొందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ బెస్ట్ హెల్త్ ను తప్పక తెలుసుకునేలా అవగాహన కలిగి ఉండాలన్నారు. తాము ఉషా లక్ష్మీ సెంటర్ ఫర్ బ్రెస్ట్ అనారోగ్యాల సంస్థ వ్యవస్థాపకులుగా డైరెక్టర్ కన్సల్టెంట్‌గా, సర్జన్‌గా సేవలందిస్తూ మహిళలలో ముందస్తుగా వ్యాధి బారిన పడకుండా అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు, నివారణ కోసం అవసరమైన చికిత్సలపై వివరంగా తెలియజేస్తున్నామని తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ డైరెక్టర్ సి. తార సత్యవతి మాట్లాడుతూ వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయ పరిశోధనలతో భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రసంగించారు. అనంతరం ఎలీఫ్ కార్యదర్శి వి. శ్రీదేవి మాట్లాడుతూ మహిళ సాధికారత కోసం మహిళా పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందడానికి ఒక చక్కటి వాతావరణాన్ని పెంపొందించుకోవాలని, కొత్త సంకల్పనతో మరింత పారిశ్రామికవేత్తలుగా రాణించాలని తెలిపారు. అనంతరం వివిధ ముఖ్య అతిథులకు, మహిళా పారిశ్రామికవేత్తలకు, వివిధ రంగాలలో కృషి చేస్తూ రాణిస్తున్న మహిళలను విశిష్ట అతిథుల చేత సన్మానించి మెమెంటోళ్లను అందజేశారు.

ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ ప్రభుత్వం



నవతెలంగాణ-నాగోల్

ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి అండగా నిలిచారని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త. అన్నారు. మంగళవారం శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల పేదల పక్షాన నిరంతరం గొంతు వినిపించినామని అన్నారు. 40 సంవత్సరాల చరిత్ర తర్వాత అయిన తర్వాతనే ఆర్యవైశ్యులకు సముచిత న్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని,దీని వల్ల తెలంగాణలో ఉన్న నిరుపేద ఆర్యవైశ్యులందరికి న్యాయం జరుగుతుంది అన్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు , ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వెనుకబడిన వర్గాల అభివృద్ధికై నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ద్వారా ఆశించిన ఫలితాన్ని ప్రస్తుత కాంగ్రెస్ అధికార ప్రభుత్వం గుర్తించిందని తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో 16 కులాల వారికి కార్పొరేషన్ లు ప్రకటించడం జరిగిందని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు , ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. మేరు కులానికి కూడా కార్పొరేషన్ ఇవ్వడం హర్షణీయం,అభినందనీయం అన్నారు. రాష్ట్ర మేర సంఘం, గంగపుత్ర సంఘాల పక్షాన యావత్ తెలంగాణ ఫెడరేషన్ కార్పొరేషన్ వృత్తి కులాల కులవృత్తి దారుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. బీసీ వర్గాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి తరపున అభినందనలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.

రంజాన్ నెల ప్రారంభం

నవతెలంగాణ -సిటీబ్యూరో

భారతదేశంలో రంజాన్ మాసం మార్చి 12(మంగళవారం) నుంచి ప్రారంభమైంది. ఈ నెలలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు. ఉపవాస కాలంలో రెండు ప్రధాన భోజనాలు ఇఫ్తార్, ఇది సూర్యాస్తమయం తర్వాత తింటారు. సూర్యోదయానికి ముందు సేవించేది సెహ్రీ. సూర్యాస్తమయం ఆధారంగా ఇఫ్తార్ సమయాలు కూడా ప్రతిరోజూ మారుతూ ఉంటాయి. దేశం భారీ భౌగోళిక వైవిధ్యాల కారణంగా భారతదేశంలో ఇఫ్తార్ గంటలు గణనీయంగా మారుతూ ఉంటాయి. ముస్లింలు ఎక్కడ నివసిస్తున్నారు అనేదానిపై ఆధారపడి, తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉపవాసం 12 నుండి 17 గంటల వరకు ఉంటుంది. ఇక రంజాన్ మాసం నేపథ్యంలో హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ సమీపంలోని మార్కెట్ కొనుగోలుదారులతో కళకళలాడుతోంది. చాలా మంది ప్రజలు షాపింగ్ చేయడానికి,ఆహారాన్ని ఆస్వాదించడానికి మార్కెట్‌ను సందర్శిస్తారు.

పేద విద్యార్థులకు అండగా హెల్పింగ్ హార్ట్ సొసైటీ

- హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద విద్యార్థులకు అండగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షులు తోటే విజయ్ కుమార్ ధైర్యం చెప్పారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి,సోమయ్య నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి సింగల్ పేరెంట్స్ 30 మంది విద్యార్థులకు పరీక్షల కిట్లను హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తాము చేసే సాయం చంద్రునికి నూలు పోగు వంటిది అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.కష్టపడే కంటే ఇష్టపడి చదివితే సత్ఫలితాలు వస్తాయని విద్యార్థులకు తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి ఇతరులకు సహాయం చేసేవిధంగా ఉండాలన్నారు. ఈ కార్యకమ దాతలు వినయ్,రవీందర్ రెడ్డి,గణిత,లకు సంస్థ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. సామజిక వేత్త మధుబాబు చికిలే మాట్లాడుతూ మన జీవితంలో ఏది ఉండదో ఆ బలహీనతను బలంగా మార్చుకొని జీవితంలో ఎదగాలన్నారు.డివిజన్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు రాయి విఘ్నేష్ మాట్లాడు తూ చదువుతోనే సమాజంలో గౌరవం పెరుగుతుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ బాలల విభాగం కన్వీనర్ తూటే సాత్విక, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఏఏపై దుష్ప్రచారం తగదు : కొండా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో అమల్లోకి వచ్చిన సీఏఏ(సిటిజన్ అమెండ్‌మెంట్ యాక్ట్)పై దుష్ప్రచారం తగదనీ, పక్కదేశాల్లో ఇబ్బందులను తాళలేక వలసొచ్చిన మైనార్టీలకు సిటిజన్ షిప్‌ను కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్నదని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఏఏ చట్టం అమలు కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. దీనిపై రాహుల్ గాంధీ, ఖర్గే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. భారత్ నుంచి ఎవరూ ఇతర దేశాలకు పారిపోవడం లేదన్నారు.

అత్యధికంగా 98.6 శాతం క్లయిమ్‌ల సెటిల్‌మెంట్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బీమా పరిశ్రమలోనే తమ సంస్థ అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని నమోదు చేసిందని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ తెలిపింది. పాలసీదారుడు అకాల మరణం చెందితే కుటుంబాలకు ఆర్థిక మద్దతును నిర్ధారించడానికి ఇది తమ సంస్థ చేసిన వాగ్దానం అని పేర్కొంది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో 98.52 శాతం క్లెయిమ్‌ల పరిష్కరించినట్టు తెలిపింది. 2023 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో 98.10 శాతం, రెండో త్రైమాసికంలో 98.14 శాతం క్లెయిమ్‌లను సెటిల్ చేశామని పేర్కొంది.

గేమిఫైడ్ అనుభవం ద్వారా విద్యార్థులు శక్తివంతం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని అతిపెద్ద నాలెడ్జ్ యాక్సిలరేషన్ ప్లాట్‌ఫారమ్ అయిన మైండ్ వార్స్, అన్ని పాఠశాలలు మరియు విద్యార్థులకు జాతీయ అంతర్జాతీయ స్థాయి సహ-పాఠ్య కార్యక్రమాలకు, విద్యావిషయక పరిజ్ఞానంతో సుసంపన్నం చేయడానికి అందుబాటులో ఉండేలా దేశవ్యాప్తంగా ఒక అద్భుతమైన కార్యక్రమంను సంతోషంగా ప్రకటించింది. ఇది నైపుణ్యం పెంపుదల మొత్తం వ్యక్తిత్వ వికాసం కోసం ఏకీకృత పరిష్కారాన్ని అందించడం ద్వారా విద్యార్థులను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ రకాల ఆకర్షణీయమైన పోటీలను కలిగి ఉన్న ఈ సమగ్ర ప్యాకేజీల ద్వారా, విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు తగిన శిక్షణ పొందుతారు. వాస్తవ ప్రపంచంలో క్లిష్టమైన-ఆలోచన, సమస్య-పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేస్తారు. మైండ్ వార్స్ అందిస్తున్న ప్యాకేజీల గురించి జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఉమేష్ కెఆర్ బన్సాల్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "మా నిబద్ధత నైపుణ్యాలను పెంపొందించడం, ఆసక్తిని కలిగించే కార్యకలాపాల ద్వారా పిల్లలను భవిష్యత్తు కోసం సిద్ధం చేయడంపై ఆధారపడి ఉంటుంది. ఎడ్యుటైన్‌మెంట్ రంగంలో మేము సాధించిన సానుకూల ప్రభావం కొత్త శిఖరాలను చేరుకోవడంలో మా విజయం స్పష్టంగా కనిపిస్తోంది.

మీ ఆహారంలో బాదంపప్పును చేర్చుకోవడం తప్పనిసరి

నవతెలంగాణ - హైదరాబాద్

ఒక సర్వే ప్రకారం, కొవిడ్-19 మహమ్మారి తర్వాత దాదాపు ప్రతి ఇద్దరు భారతీయులలో ఒకరు వ్యాయామాలు చేయడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారు. బలం మరియు ఓర్పు మెరుగుదల వంటి అనేక ప్రయోజనాలను సాధారణ వ్యాయామం అందిస్తుంది, అలాగే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైనది. క్రమం తప్పకుండా వ్యాయామం చేసే వారికి, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు తగినంతగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఉపయోగకరమైన ఆహారాలలో బాదం ఒకటి. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు యాంటీఆక్సిడెంట్ విటమిన్ E యొక్క గొప్ప మూలం బాదం. ఇవన్నీ ఆరోగ్యానికి మరియు కండరాల పునరుద్ధరణలో సహాయపడతాయి. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చిన తాజా అధ్యయనంలో బాదంపప్పులు తీసుకోవడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడుతుందని మరియు వ్యాయామం తర్వాత కోలుకోవడంలో సహాయపడుతుందని తేలింది.

స్టెమ్, ఎస్‌డీజీల ద్వారా గ్రామీణ ఆంధ్రా పిల్లలను భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్న ఎన్‌ఎక్స్‌ప్లోరర్స్

నవతెలంగాణ - హైదరాబాద్

షెల్ ఇండియా మద్దతుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి స్మైల్ ఫౌండేషన్ నెల్లూరు లో ఎన్‌ఎక్స్‌ప్లోరర్స్ కార్నివాల్‌ని నిర్వహించింది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 020కి అనుగుణంగా గ్రామీణ పాఠశాల పిల్లలకు స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) మరియు ఎస్‌డీజీల (యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్)ల పట్ల అవగాహన కల్పిస్తూనే తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను అందించాలనే లక్ష్యంతో రోజంతా కార్నివాల్ నిర్వహించబడింది. స్మైల్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు మరియు తిరుపతి జిల్లాల్లోని 89 ప్రభుత్వ పాఠశాలల్లో షెల్‌కు చెందిన గ్లోబల్ ఫ్లాగ్‌షిప్ సోషల్ ఇన్వెస్ట్‌మెంట్ స్టెమ్ ఎడ్యుకేషనల్ కార్యక్రమం అయిన ఎన్‌ఎక్స్‌ప్లోరర్స్ జూనియర్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తోంది.

35 ఏళ్ల రోగిని రక్షించిన సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు

నవతెలంగాణ - హైదరాబాద్

ఇటీవల గుండెపోటు ఎదుర్కోవటంతో పాటుగా డిస్క్ ప్రోలాప్స్‌తో బాధపడుతున్న 35 ఏళ్ల రోగికి చికిత్స కోసం మల్టీడిసిప్లినరీ విధానం అనుసరించటం ద్వారా రోగి-కేంద్రీకృత సంరక్షణలో సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్గదర్శకంగా నిలిచింది. తొలుత, శ్రీ సుజిత్ రెడ్డి (పేరు మార్పు) ఛాతీ నొప్పితో హాస్పిటల్ కు వచ్చారు. ఆయనకు మధుమేహం మరియు రక్తపోటు చరిత్ర వుంది. తదుపరి పరీక్షల తర్వాత, రోగికి గుండెపోటు ఉన్నట్లు నిర్ధారణ అయింది. సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని కార్డియాక్ టీమ్ వేగంగా జోక్యం చేసుకుని, అతనికి స్టెంట్ వేయడంతో పాటు అతను త్వరగా కోలుకోటానికి అవసరమైన చికిత్స ప్రారంభించింది.

పామ్ ఆయిల్ ప్రయోజనాలను గుర్తించాలి

నవతెలంగాణ - హైదరాబాద్

సబ్బు, షాంపూ, మేకప్ మరియు లోషన్ వంటి దాదాపు 70% వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులలో వాడే ప్రాథమిక పదార్థం పామాయిల్. వనస్పతి, ఐస్ క్రీం, చాక్లెట్, డిటర్జెంట్, ఇన్స్టంట్ నూడుల్స్, బయోడీజిల్, సౌందర్య సాధనాలు మరియు వంట నూనెలలో ఇలా ప్రతిచోటా ఈ నూనె ఉంటుంది. చాలా కాలంగా ప్రజలు పామాయిల్ను ఆహారంలో ఉపయోగిస్తున్నారు, అయితే ఇటీవల కాలం లో ఇది ఆరోగ్యానికి మంచిదనే కారణం చేత ఎక్కువ ఆదరణ పొందుతోంది. భారతదేశంలో, 1.3 బిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు నివసిస్తున్నారు, ఇక్కడ పామాయిల్ కేవలం వంట కోసం మాత్రమే కాదు - ఇది విభిన్న ఆహారాలు మరియు ఉత్పత్తులలో ఎక్కువగా కనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పామాయిల్ను అత్యధికంగా కొనుగోలు చేసే దేశం భారతదేశం, ప్రపంచ సరఫరాలో 20% కంటే ఎక్కువ ఇక్కడ వాడుతున్నారు. పామాయిల్ దాని ఉత్పత్తి మరియు వినియోగానికి సంబంధించి అనేక అపోహలు మరియు దురభిప్రాయాల ద్వారా చర్చనీయాంశంగా ఎప్పుడూ కనిపిస్తూనే వుంది.

మహిళల కోసం అమెజాన్‌లో 49 ప్రయోజనాలు

నవతెలంగాణ - హైదరాబాద్

49వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా శ్రామిక శక్తికి అందిస్తున్న విభిన్న అనుభవాలు, సంస్కృతులు, దృక్పథాలను గౌరవించడంలో అమెజాన్ ఇండియా తన పునరుద్ఘాటించింది. ఈ ఏడాది థీమ్, 'ఇన్స్పైర్ ఇన్ క్లూజన్'కు అనుగుణంగా, పలు సంవత్సరాలుగా సంస్థ సృష్టించిన 49 బహుముఖ కార్యక్రమాలను, ప్రయత్నాలను, తన పర్యావరణ వ్యవస్థలోని మహిళలపై వాటి గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అమెజాన్ ఇండియా మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, సంస్థ లోపల, వెలుపల వారి వృత్తిపరమైన వృద్ధిని సరళం చేసేందుకు ఉద్దేశించిన అనేక విధానాలు, కార్యక్రమాలు, చర్యలను అమలు చేసింది. నియామకం నుంచి నైపుణ్య అభివృద్ధి వరకు వారి వృత్తి జీవితంలోని వివిధ దశలలో ఉద్యోగినులకు మద్దతు ఇచ్చే లక్ష్యాన్ని ఈ కార్యక్రమాలు కలిగి ఉన్నాయి. తిరిగి వృత్తి జీవితంలోకి ప్రవేశించే మహిళల కోసం లాంచ్ప్యాడ్ను అందించే 'రీకిండిల్' వంటి కీలక కార్యక్రమాలు ఉన్నాయి. రాంప్ బ్యాక్, మెటర్నిటీ లేదా పేరెంటల్ లీవ్ తర్వాత పనికి క్రమంగా తిరిగి వచ్చేందుకు వీలు కల్పిస్తుంది. యామ్ వాయిస్ లిజనింగ్ సెషన్లు, మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ నాయకత్వానికి వేదికను అందించడం, ఉమెన్ ఇన్ నైట్ షిఫ్ట్, అన్ని షిఫ్ట్లలో మహిళలకు సురక్షితమైన, సహాయక పని వాతావరణాన్ని నిర్ధారిస్తుంది.

ప్రధాని ప్రసంగాన్ని ప్రసారం చేయండి

- వికసిత్ భారత్ పోస్టర్లను ఏర్పాటు చేయండి
- ఉన్నత విద్యా సంస్థలకు ఆదేశాలు
- ఇది ప్రచారం కోసమేనంటున్న విద్యావేత్తలు



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో రెండు మూడు రోజులలో ఎన్నికల షెడ్యూలు కూడా విడుదల కాబోతోంది. ఆ వెంటనే ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుంది. కోడ్ అమలులోకి వచ్చేలోగా ఓటర్లను ఆకర్షించేందుకు అధికారిక కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని మోడీ బుధవారం గుజరాత్, అసోం రాష్ట్రాలలో సెమీకండక్టర్ ఫ్యాబ్‌ల ఏర్పాటుకు శంకుస్థాపన చేయబోతున్నారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసే అధికారిక కార్యక్రమాలలో ప్రసంగిస్తారు. స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రధాని ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాల్సిందిగా దేశంలోని ఉన్నత విద్యా సంస్థలకు (హెచ్ఈఐలు) కేంద్రం హుకుం జారీ చేసింది. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్న యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు అధికార కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటున్నారని 'టెలిగ్రాఫ్' పత్రిక తెలిపింది.

గుజరాత్‌లోని ధొలేరా, సనంద్, అసోంలోని మోరిగాన్‌లో సెమీకండక్టర్ ఫ్యాబ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. వీటికి ప్రధాని భూమిపూజ చేయడం తప్పేమీ కాదు కానీ ఆయన ప్రసంగాన్ని దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో ప్రసారం చేయాలని అనుకోవడం 'ప్రచార కార్యక్రమం' మినహా మరొకటి కాదని విద్యావేత్తలు అంటున్నారు. ఇది ఉన్నత విద్యా సంస్థల వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమే అవుతుందని విమర్శిస్తున్నారు. కార్యక్రమాలు జరిగే ప్రదేశాలలో మోడీ చిత్రాలతో కూడిన వికసిత్ భారత్ పోస్టర్లను ఏర్పాటు చేయాలని విద్యా శాఖ హెచ్ఈఐలను ఆదేశించింది. తన ఆదేశాలను పాటించిందీ లేనిదీ కార్యక్రమం పూర్తయిన తర్వాత నివేదిక రూపంలో తెలియజేయాలని కూడా సూచించింది. దేశంలోని రాష్ట్ర స్థాయి యూనివర్సిటీలు, ప్రైవేటు వర్సిటీలు సహా అన్ని యూనివర్సిటీలలో ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా ప్రసారం చేయాలో కూడా మంత్రిత్వ శాఖ, యూజీసీ సూచించాయి. 'కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఐదు పోస్టర్ల డిజైన్లను పంపుతున్నాం. విద్యార్థులకు ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని అందించండి. వికసిత్ భారత్ విజన్ దిశగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములయ్యేలా చూడండి' అని హెచ్ఈఐలకు రాసిన లేఖలో యూజీసీ కార్యదర్శి మనీష్ జోషీ వివరించారు.

విద్యావేత్తల విమర్శ

ఇది లోక్‌సభ ఎన్నికలకు ముందు నిర్వహించే ప్రచార కార్యక్రమం మాత్రమేనని మిరండా హౌస్ కళాశాల ఉపాధ్యాయుడు అబా దేవ్ హబీబ్ వ్యాఖ్యానించారు. రాజకీయ ఉద్దేశంతో ఇలాంటి ఆదేశాలు జారీ చేయడం సరికాదని ఢిల్లీ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు అశోక్ అగర్వాల్ చెప్పారు. రాజకీయ ఉద్దేశాలతో ఏర్పాటు చేసిన కార్యక్రమం కోసం సమయాన్ని వెచ్చించాలని విద్యా సంస్థలను బలవంతం చేయడం తప్పుడు చర్య అని అన్నారు. ఉన్నత విద్యా సంస్థలు స్వయం ప్రతిపత్తి కలిగినవని, ఇలాంటి ఆదేశాలను బేఖాతరు చేసే అధికారం వాటికి ఉన్నదని, అయితే తమపై వేధింపులకు పాల్పడతారన్న భయంతో ఆ సంస్థలు అలా చేయడానికి సాహసించవని ఆయన తెలిపారు.

ఇది మొదటిసారి కాదు

ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు విద్యా సంస్థలను వాడుకోవడం ఇది మొదటిసారి కాదు. యూనివర్సిటీలు, కాలేజీల ఆవరణల్లో మోడీ ప్రభుత్వ 'బేటీ బచావ్ బేటీ పఢావ్' లోగోలను ఏర్పాటు చేయాలని గతంలో యూజీసీ ఆదేశించింది. మోడీ నేపథ్యంలో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని గత సంవత్సరం డిసెంబరులో హుకుం జారీ చేసింది. ఆర్ఎస్ఎస్ నేత దత్తాజీ దిదోల్కర్ జయంతి ఉత్సవాలలో విద్యార్థులు పాల్గొనేలా చూడాలని కొద్ది రోజుల క్రితం మహారాష్ట్రలోని ఉన్నత విద్యా సంస్థలన్నింటికీ సూచనలు చేసింది.

కొందరు ఐపీఎస్‌లు, సెలబ్రిటీల ఫోన్‌లు కూడా ట్యాప్?

- ప్రణీత్‌రావును లోతుగా విచారిస్తున్న అధికారులు
- వెలుగు చూస్తున్న కొత్త విషయాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబీలో విలువైన ఫైళ్ల ధ్వంసం కేసులో అప్పటి డీఎస్పీ ప్రణీత్‌రావును విచారిస్తున్న అధికారులకు కొత్త విషయాలు వెలుగు చూస్తున్నట్టు సమాచారం. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో దీనికి సంబంధించి కేసును నమోదు చేసిన అధికారులు.. నిందితుడు ప్రణీత్‌రావును లోతుగా విచారిస్తున్నట్టు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో కొందరు ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతో ప్రణీత్‌రావు వారి రాజకీయ వైరిపక్షాలకు చెందినవారి ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడుతున్నట్టు వచ్చిన ఆరోపణలపై ఆధారాలను సేకరించటానికి దర్యాప్తు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది.

ముఖ్యంగా, డీఎస్పీ ప్రణీత్‌రావు నేతృత్వంలో స్పెషల్ ఆపరేషన్ విభాగాన్ని ఏర్పాటు చేసిమరీ ఈ ఫోన్ ట్యాపింగ్‌లకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తున్నది. రాజకీయ ప్రముఖుల ఫోన్లనే గాక.. ఆ సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న కొందరు ఐపీఎస్ అధికారులు, మరికొందరు సీనియర్ పోలీసు అధికారుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్టు తాజాగా దర్యాప్తు అధికారుల దృష్టికి వచ్చింది. వాటి ఆధారంగానే కొన్ని సందర్భాల్లో ఐపీఎస్‌ల బదిలీలు, పోస్టింగ్‌లు జరిగినట్టు కూడా తెలుస్తున్నది. మరోవైపు, రాజకీయ ప్రముఖులు, కొందరు అధికారులేగాక.. సినీ పరిశ్రమకు చెందిన కొందరు సెలబ్రిటీల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్టు తెలుస్తున్నది. మొత్తమ్మీద, ఈ కేసులో తవ్వినాకొద్దీ కొత్త నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది చివరకు అప్పటి కొందరు ప్రభుత్వపెద్దలు, మరికొందరు అధికారుల మెడకు చుట్టుకునే అవకాశాలున్నట్టు పోలీసు వర్గాల్లో చర్చ సాగుతున్నది.

జేవీవీ రాష్ట్ర బాధ్యులు సురేష్ భౌతికకాయం అప్పగింత

సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాలకు..

నవతెలంగాణ-హైదరాబాద్

జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సబ్ కమిటీ కన్వీనర్ అనుమకొండ సురేష్ సోమవారం క్యాన్సర్ వ్యాధితో మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాలకు అప్పగించారు. ఈ మేరకు జేవీవీ రాష్ట్ర కమిటీ ప్రకటన విడుదల చేసింది. గత 18 నెలలుగా సురేష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. అయనకు క్యాన్సర్ 4వ స్టేజ్‌లో నిర్ధారణ అయింది. బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ తర్వాత, కీమో థెరపీ చికిత్స తీసుకొని వేగంగా నాలుగైదు నెలలలోనే కోలుకున్నాడు. పూర్తిగా నయం అయింది అనుకొనేలోగా క్యాన్సర్ మళ్లీ తిరగబడి డిసెంబర్ నుండి వేగంగా సురేష్ ఆరోగ్యం క్షీణించింది. ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఫిబ్రవరి 24న సురేష్‌ను కుటుంబ సభ్యులు యశోద ఆసుపత్రికి తరలించారు. పది రోజులు ఆసుపత్రిలో ఉన్నారు. క్యాన్సర్ తీవ్రం కావడంతో ట్రీట్మెంట్ లేదు అని డాక్టర్లు తెలిపారు. తరువాత స్పర్శ నర్సింగ్ హోంకు తరలించారు. సోమవారం ఉదయం 11.30 సమయంలో సురేష్ తుదిశ్వాస విడిచారు.గత పదేండ్లుగా జనవిజ్ఞాన వేదికలో సురేష్ రంగారెడ్డి జిల్లా బాధ్యులుగా, రాష్ట్ర సెక్రటేరియట్ బాధ్యులుగా పనిచేశారు. వీరి నేతృత్వంలో హైదరాబాద్లో నేషనల్ హెల్త్ కన్వెన్షన్ ను రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించినట్టు జేవీవీ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. సురేష్ మృతి ప్రజా సైన్స్ ఉద్యమానికి తీరని లోటు అని, వారి మృతి పట్ల జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత

సురేశ్ చాలాకాలం క్రితమే మతాచారాలకు అతీతంగా తన చివరి క్రియలు జరిపించమని తమను కోరినట్టుగా వారి కుటుంబ సభ్యులు సురేశ్ సతీమణి, కూతురు, అల్లుడు చెప్పారు. శరీర దానం పట్ల కూడా ఆయనకు అంగీకారం వుందని వారు ఈ సందర్భంగా తెలియచేసారు. ఈమేరకు సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాల అనాటమి విభాగాధిపతి డా. సమత రోష్నిని సంప్రదించగా..వారు అంగీకరించారు. సురేశ్ కోరిక మేరకు, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సురేష్ భౌతికకాయాన్ని మంగళవారం ఉదయం గం.11.30కు డా. సమత రోష్ని, అనాటమీ విభాగాధిపతి, సురభి వైద్య కళాశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ దాసరి ప్రసాదరావు, రాష్ట్ర అధ్యక్షులు డా. కోయ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, కోశాధికారి వరప్రసాద్, ప్రొఫెసర్ రామచంద్రయ్య, మోహన్, రాజా, వెంకటరమణారెడ్డి, వెంకటరమణ, శ్రీనివాస్, ఆనంద్ కుమార్, జగన్మోహన్ రావు, మేడ్చల్ జిల్లా నుండి ప్రధాన కార్యదర్శి బురాన్, మల్లయ్యచారి, నాగరాజు, శంకరరావు, జయబాబు, జెన్నీ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగుస్వామి, వినోద్, రంగారెడ్డి జిల్లా నుండి కురుమయ్య, ప్రహ్లాద్, రమేష్, కృష్ణమోహన్, నల్గొండ నుండి సైదులు, తదితరులు హాజరయ్యారు.



అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన (ఫైల్)

పవర్‌లూమ్ కార్మికుడి ఆత్మహత్య

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పవర్ లూమ్ కార్మికుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం లోని బీవైనగర్‌కు చెందిన తడక శ్రీనివాస్ పవర్‌లూమ్ కార్మికుడుగా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. అతనికి భార్య లావణ్య, ఇద్దరు కూతుర్లు ఉండగా, కుటుంబ కలహాలతో ఏడేండ్లుగా భార్య పిల్లలతో వేరుగా ఉంటోంది. ఇటు కుటుంబ సమస్యలు.. మరోవైపు మూడు నెలలుగా ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. దీంతో శ్రీనివాస్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : మూషం రమేష్, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

ఆత్మహత్య చేసుకున్న పవర్‌లూమ్ కార్మికుడు తడక శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి వస్త్ర పరిశ్రమ బంద్‌తో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలుమార్లు ఆందోళన చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులతో శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి వెంటనే 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే ఉపాధి కల్పించి సిరిసిల్లలో మూతబడిన పరిశ్రమలను తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14న సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి విమల, గురజాల శ్రీధర్, అన్నల్దాస్ గణేష్, వార్పిన్ యూనియన్ అధ్యక్షుడు సిరిమల్ల సత్యం, గౌరవ అధ్యక్షుడు ఉడుత రవి, పవర్‌లూమ్ నాయకులు నక్క దేవదాస్, గుండు రమేశ్, సబ్బని చంద్రకాంత్, బెజుగం సురేష్, మోర తిరుపతి, వైపని నాయకులు ఎలిగేటి శ్రీనివాస్, అసాముల సంఘం నాయకులు సిరిసిల్ల రవి, చేరాల అశోక్ పాల్గొన్నారు.

సామాజిక భద్రత కరువు

- నిబంధనలు లేవు
- ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు
- అధ్యయనంలో వెల్లడైన గిగ్ వర్కర్ల సమస్యలు



న్యూఢిల్లీ : దేశంలోని గిగ్ వర్కర్ల విషయంలో ప్రభుత్వాలు సీరియస్‌గా దృష్టిని సారించటం లేదు. దీంతో వారు నిబంధనలు, సామాజిక భద్రత లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా చితికిపోతున్నారు. ఒక అధ్యయనం ప్రకారం.. యాప్ ఆధారిత క్యాబ్ డ్రైవర్‌లలో దాదాపు మూడింట ఒక వంతు మంది రోజుకు 14 గంటలకు పైగా పని చేస్తారు. అయితే 83 శాతం కంటే ఎక్కువ మంది కార్మికులు 10 గంటల కంటే ఎక్కువ, 60 శాతం మంది 12 గంటలకు పైగా పని చేస్తారు. ఈ రంగంలో సామాజిక అసమానతలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. ఎస్సీ, ఎస్టీల నుంచి 60 శాతానికి పైగా డ్రైవర్లు రోజుకు 14 గంటల కంటే ఎక్కువ పనిచేస్తున్నారు. అయితే ఉన్నతవర్గాల నుంచి మాత్రం 16 శాతం మంది మాత్రమే ఎక్కువ గంటలు పని చేస్తున్నారు. యాప్ ఆధారిత కార్మికులకు బలమైన సామాజిక భద్రత అవసరాన్ని అధ్యయనం నొక్కి చెప్పింది. అలాంటి కార్మికులను పర్యవేక్షించడానికి ప్లాట్‌ఫారమ్‌లు ఉపయోగించే అల్గారిథమ్‌లు, మెకానిజమ్‌ల న్యాయబద్ధతపై ప్రభుత్వం పర్యవేక్షణ చేయాలని అధ్యయనంలో భాగమైన పరిశోధకులు పిలుపునిచ్చారు.

పీపుల్స్ అసోసియేషన్ ఇన్ గ్రాస్‌రూట్ యాక్షన్ అండ్ మూవ్‌మెంట్స్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఈ అధ్యయనాన్ని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, ఫ్రెడరిచ్-ఎబర్ట్-స్టిఫ్టంగ్ ఇండియా, జర్మన్ ఫౌండేషన్ నుంచి సాంకేతిక సహకారంతో నిర్వహించాయి.

తక్కువ జీతం.. ఎక్కువ పని గంటలు

అధ్యయనంలో పాల్గొన్నవారిలో 43 శాతం మంది తమ ఖర్చులన్నింటినీ తీసివేసిన తర్వాత రోజుకు రూ.500, నెలకు రూ. 15,000 కంటే తక్కువ సంపాదిస్తున్నామని తెలిపారు. యాప్ ఆధారిత డెలివరీ వ్యక్తులలో 34 శాతం మంది నెలకు రూ. 10 వేల కంటే తక్కువ సంపాదిస్తున్నారనీ, వారిలో 78 శాతం మంది ప్రతిరోజూ 10 గంటల కంటే ఎక్కువ సమయం పనిలో గడుపుతున్నారని తేలింది.ఈ ఆదాయ అసమానతలు ఇప్పటికే ఉన్న సామాజిక అసమానతలను మరింత తీవ్రతరం చేశాయి. ఈ వర్గాలలో పేదరికం, బాధలను శాశ్వతం చేస్తున్నాయి. మొత్తమ్మీద, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు, ముంబయి, లక్నో, కోల్‌కతా, జైపూర్, ఇండోర్ అనే ఎనిమిది నగరాల్లో 5302 మంది క్యాబ్ డ్రైవర్లు, 5028 మంది డెలివరీ వ్యక్తులు 50 ప్రశ్నల సర్వేలో పాల్గొన్నారు. ఇందులో 78 శాతం మంది 21 నుంచి 40 సంవత్సరాల వయస్సు గలవారు ఉన్నారు.

ఎంపీపీ, వైఎస్‌ఎంపీపీల అవిశ్వాసాలకు గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ-హైదరాబాద్

ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవుల వ్యవహారంలో అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టే, అనుమతించే అధికారాలు ఆర్డీఓకు లేవంటూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 263 ప్రకారం ఆ నోటీసులిచ్చే అధికారం లేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ జస్టిస్ శరత్ మంగళవారం తీర్పు చెప్పారు. పలువురు ఎంపీటీసీలు, ఎంపీపీలు, వైఎస్‌ఎంపీపీలు దాఖలు చేసిన పిటిషన్లకు విచారణార్హత లేదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, నల్లగొండ జిల్లా చండూర్ ఎంపీపీ పల్లె కల్యాణి, మర్రిగూడ ఎంపీపీ మోహన్‌రెడ్డి, యాదాద్రి జిల్లా రామన్నపేట ఎంపీపీ జ్యోతి, నారాయణపూర్ ఎంపీపీ ఉమాదేవి, వరంగల్ జిల్లా గీసుకొండ ఎంపీపీ సౌజన్య, కరీంనగర్ జిల్లా రామడుగు ఎంపీపీ కలగంటి కవిత, జగిత్యాల జిల్లా మద్నూర్ ఎంపీపీ లక్ష్మీబాయి, నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్, మాక్లూర్‌కు చెందిన సుజాత, ప్రభాకర్, జనగాం జిల్లా మల్యాల ఎంపీపీ విమల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎంపీపీ సువర్ణ వేసిన పిటిషన్లను కొట్టివేసింది.

తీర్పునకు లోబడే గురుకుల జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ

గురుకుల విద్యా సంస్థల్లో జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ వ్యవహారంపై హైకోర్టు స్పందించింది. తుది ఉత్తర్వులకు లోబడి ఆ పోస్టుల భర్తీ ఉంటుందని చెప్పింది. గురుకుల విద్యా సంస్థల్లో జూనియర్ లెక్చరర్ల భర్తీకి వెలువడిన నోటిషన్ రూల్స్ అమలు చేయడం లేదంటూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ పి. కార్తీక్ మంగళవారం విచారించారు. 'జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసే వారు ఎంఎస్సీలో ఏయే సబ్జెక్ట్ చేసిన డిగ్రీలో మాత్రం సంబంధిత సబ్జెక్ట్ చేసి ఉండాలని నోటిఫికేషన్‌లో ఉంది. డిగ్రీలో జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రం చేసిన ఎంఎస్సీలో మరో సబ్జెక్ట్ చదివిన పిటిషనర్లు కూడా దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షల అనంతరం



ప్రకటించిన మెరిట్ లిస్ట్‌లో పిటిషనర్ల పేర్లు కూడా ఉన్నాయి. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత పిటిషనర్ల అర్హతపై నిపుణుల కమిటీ ఏర్పాటైంది. నోటిఫికేషన్ నిబంధనలను అమలు చేయకపోవడం వల్ల నష్టం జరుగుతుంది' అని పిటిషనర్లు దాఖలు చేసిన వాటిపై విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

ఒకే భూమిపై పలు రిజిస్ట్రేషన్లపై కౌంటర్ దాఖలు చేయండి : హైకోర్టు

తమకు అమ్మిన భూమిని పలువురికి రిజిస్ట్రేషన్లు చేయడంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్పందించింది. కౌంటర్ దాఖలు చేయాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏ, డీజీపీ, సైఫాబాద్ సీఐడీ అడిషనల్ డీజీపీ, సైబరాబాద్ సీపీలకు నోటీసులు జారీ చేసింది. విచారణ ఏప్రిల్ 15కు వాయిదా వేస్తున్నట్టు జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం పట్టినాగులపల్లి గ్రామంలో 460 ఎకరాలకుపైగా భూమిని దాదాపు 3,308 మంది 1983 నుంచి 1986 మధ్య చట్ట ప్రకారం కొనుగోలు చేసి సేల్‌డీడ్ ద్వారా ప్లాట్లు పొందామనీ, ఆ భూములను రెవెన్యూ అధికారులు పాత యజమానుల పేర్లపై ఉంచడం వివాదాలకు తావిచ్చిందంటూ మేడ్చల్ హైదర్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ లెక్చరర్ వి.రామారావుతోపాటు మరో 19 మంది హైకోర్టును ఆశ్రయించారు. అనధికారిక ప్రతివాదుల్లో కొందరు మాకు అమ్మిన భూములను డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తూ పోయారని ఆ భూములు కొన్నవారు రియల్ ఎస్టేట్ సంస్థలతో కుమ్మక్కై, తమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పిటిషనర్ల వాదన. దీనిపై సీఐడీ విచారణ జరిపి తమ భూములు తిరిగి ఇప్పించాలని కోరారు

అరకు మాజీ ఎంపీ గీతకు ఊరట

ఏపీలోని అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ని మోసం చేసి రూ.42.76 కోట్ల మేరకు రుణం తీసుకున్నారనే కేసులో సీబీఐ కోర్టు విధించిన ఐదేండ్ల శిక్ష అమలును నిలిపివేస్తూ స్టే ఉత్తర్వులు జారీ చేసింది.

ఆమె నాలుగో నిందితురాలిగా, ఆమె భర్త రామకోటేశ్వరరావు ప్రధాన నిందితుడిగా సీబీఐ 2015లో చార్జిషీట్ దాఖలు చేసింది. రెండేండ్ల కిందట సీబీఐ కోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ జరిపారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఇబ్బంది లేకుండా ఉండేందుకు వీలుగా ఆ శిక్షపై స్టే ఇవ్వాలన్న ఆమె న్యాయవాది వాదనలను ఆమోదించారు. 2014లో వైసీపీ తరఫున ఎంపీగా గెలిచిన గీత ఇప్పుడు బీజేపీలో ఉన్నారు.

శివశంకర్ రెడ్డికి షరతులతో బెయిలు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఐదో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.' రెండు లక్షల రూపాయల వ్యక్తిగత బాండ్ తోపాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులను సీబీఐ కోర్టుకు సమర్పించాలి. ప్రతి సోమవారం హైదరాబాద్ సీసీఎస్‌లో హాజరుకావాలి. కేసు విచారణలో జోక్యం చేసుకోరాదు. సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ఏపీలోని సాక్షుల ఇండ్ల వద్దకు వెళ్లకూడదు. పాస్‌పోర్టును పోలీసులకు అప్పగించాలి' అని జస్టిస్ కె లక్ష్మణ్ షరతులు విధిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.